ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

మంగళవారం 6 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 110 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

కేంద్ర మంత్రులకు బీజేపీ షాక్

యూపీ రాజ్యసభ ఎన్నికలకు 8 మంది అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

కేంద్ర మంత్రులు హర్దీప్ పురి, బీఎల్ వర్మలకు దక్కని అవకాశం

పదవీకాలం ముగిసిన ఏ ఒక్క ఎంపీకి మళ్లీ టికెట్ ఇవ్వని అధిష్ఠానం

2027 ఎన్నికల లక్ష్యంగా సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత

జాబితాలో ఇద్దరు మహిళలు, ముగ్గురు ఓబీసీ, ఇద్దరు ఎస్సీ అభ్యర్థులు

2





ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదు

సుప్రీంకోర్టు స్పష్టీకరణ

మార్పు ఎవరు చేశారో తెలుసుకుంటామన్న సీజేఐ

రికార్డులు చూశాకే పూర్తిస్థాయి విచారణ

ఫారమ్-6ను సవరించలేదని ఈసీ స్పష్టీకరణ

2

ఛీఫ్ నోట.. బీసీ సీఎం మాట?

టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలతో కొత్త రాజకీయ చర్చ

- బీసీ సీఎం వ్యాఖ్యతో భవిష్యత్ రేసుపై చర్చ
- రేవంత్ స్థానానికి ఇబ్బంది లేకుండా కొత్త ఫార్ములా
- రాహుల్–రేవంత్ మద్దతు ప్రస్తావనతో ఆసక్తి
- 2039 వరకు అధికారం అంటూ ధీమా ప్రకటన
- టికెట్ల కేటాయింపుపై ముందే మొదలైన ఒత్తిడి



తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర అంశం తెరపైకి వచ్చింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చేసిన 'భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి' వ్యాఖ్య రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. కులగణనను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని చెబుతూనే.. రాబోయే రోజుల్లో బీసీ వ్యక్తి సీఎం అవుతారని ఆయన చెప్పడం వెనుక ఉద్దేశమేంటి? ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని పక్కన పెట్టకుండా.. భవిష్యత్ సామాజిక సమీకరణాలకు సంకేతం ఇవ్వడమేనా? అన్న విశ్లేషణలు మొదలయ్యాయి.

- హైదరాబాద్ బ్యూరో - సింగిడి

రేవంత్ తర్వాత ఎవరనే సంకేతమా..

మహేష్‌కుమార్ గౌడ్ మాటలను తక్షణ నాయకత్వ మార్పు ప్రకటనగా చూడాల్సిన అవసరం లేదు. అయితే.. దీర్ఘకాలిక రాజకీయ దిశపై మాత్రం చర్చకు అవకాశం కల్పించాయి. రాహుల్‌గాంధీతో పాటు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ప్రస్తావిస్తూ.. మరోవైపు బీసీ వ్యక్తి సీఎం అవుతారని చెప్పడం ద్వారా పార్టీ భవిష్యత్ సమీకరణాలను సూచించారా? అన్న సందేహం వ్యక్తమవుతోంది. ప్రస్తుత పగ్గాలను కొనసాగిస్తూనే.. రేపటి సామాజిక సమతుల్యతకు మార్గం సిద్ధం చేస్తున్నారా? అన్నదే ఆసక్తికర అంశంగా మారింది.

2039 వరకు కాంగ్రెస్‌నేనా..

కాంగ్రెస్ 2039 వరకు రాష్ట్రంలో అధికారంలో ఉంటుందన్న ధీమా కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు కారణమైంది. పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు చేసిన ప్రకటనగా కొందరు భావిస్తుంటే.. ప్రత్యర్థి శిబిరాలు మాత్రం దీనిని అతివిశ్వాసంగా అభివర్ణిస్తున్నాయి. ప్రజా తీర్పు అంతిమంగా నిర్ణయించే అంశాన్ని ముందుగానే ఇంత దూరం వరకు ప్రకటించడం రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఆసక్తిగా మారింది.

అసలు పరీక్ష టికెట్ల దగ్గరే..

ముఖ్యమంత్రి పదవిపై మాటల కంటే.. వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికే కాంగ్రెస్‌కు అసలు సవాల్‌గా మారనుంది. రెడ్డి, వెలమ వంటి ప్రభావశీల వర్గాలతో పాటు బీసీ నాయకులు కూడా తమ ప్రాతినిధ్యం పెంచాలని కోరే అవకాశం ఉంది. రుణమాఫీ, హైడ్రా తదితర అంశాలపై ఇప్పటికే ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు నిలదీస్తున్న వేళ.. సామాజిక సమీకరణాలను ముందుకు తేవడం పార్టీకి ఎంతవరకు రాజకీయంగా కలిసొస్తుందన్నది చూడాలి.

బీసీలకు రాజకీయ భరోసా ఎంత?

కులగణన నేపథ్యంలో బీసీలకు అధిక ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ బలపడుతోంది. నామినేటెడ్ పదవులు, పార్టీ బాధ్యతలు, ఎన్నికల అవకాశాల్లో మరింత వాటా ఇవ్వాలన్న ఆకాంక్షలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం పదవిపై చేసిన వ్యాఖ్య బీసీ వర్గాలకు రాజకీయ భరోసా కల్పించే ప్రయత్నమా? లేక భవిష్యత్ వ్యూహానికి ముందస్తు సంకేతమా? అన్నది స్పష్టత రావాల్సిన అంశం.

మొత్తంగా.. 'బీసీ సీఎం' వ్యాఖ్య కేవలం ఒక ప్రకటనగానే చూడాలా? లేక రాబోయే రాజకీయ సమీకరణాలకు ముందస్తు సంకేతంగా భావించాలా? ప్రస్తుత ముఖ్యమంత్రి నాయకత్వానికి ఇబ్బంది లేకుండా భవిష్యత్ వర్గ సమీకరణాలను సర్దుబాటు చేసే ప్రయత్నమా? కేడర్‌లో ఉత్సాహం నింపే వ్యూహమా? లేక టికెట్ల పంపకానికి ముందస్తు బాటవేయడమా? అన్నది రాబోయే పరిణామాలు స్పష్టం చేయనున్నాయి.



వైద్య రంగంలో ముగ్గురికి నోబెల్

మెదడు రహస్యాలను ఛేదించిన 'ఆప్టోజెనెటిక్స్

- వైద్యశాస్త్రంలో 2026 నోబెల్ బహుమతి ముగ్గురికి సంయుక్తంగా ప్రకటన
- కార్ల్ డీస్సెరోత్, పీటర్ హెగెమాన్, జార్జ్ నాజెల్‌లను వరించిన పురస్కారం
- ఆప్టోజెనెటిక్స్ అనే టెక్నిక్‌ను అభివృద్ధి చేసినందుకు ఈ గౌరవం
- కాంతిని ఉపయోగించి మెదడులోని నరాల కణాలను నియంత్రించడం దీని ప్రత్యేకత
- జ్ఞాపకాలు, భావోద్వేగాలను అర్థం చేసుకోవడంలో ఈ ఆవిష్కరణ ఒక మైలురాయి

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ పురస్కారాల ప్రకటన ప్రారంభమైంది. 2026 సంవత్సరానికి గాను వైద్యశాస్త్రంలో (ఫిజియాలజీ/మెడిసిన్) ముగ్గురు శాస్త్రవేత్తలు సంయుక్తంగా ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపిక య్యారు. అమెరికాకు చెందిన కార్ల్ డీస్సెరోత్ (స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ), జర్మనీకి చెందిన పీటర్ హెగెమాన్ (హంబోల్ట్ యూనివర్సిటీ), జార్జ్ నాజెల్ (వుర్జ్‌బర్గ్ యూనివర్సిటీ) ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. 'కాంతి ఆధారిత అయాన్ చానెళ్లు, ఆప్టోజెనెటిక్స్'పై వారు చేసిన అద్భుతమైన ఆవిష్కరణలకు గాను నోబెల్ కమిటీ వారిని ఎంపిక చేసినట్లు సోమవారం ప్రకటించింది. ఈ ఆవిష్కరణ న్యూరోసైన్స్ (నాడీశాస్త్రం) రంగంలో ఒక కొత్త శకానికి నాంది పలికింది.

-న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (సింగిడి)

2

సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించిన మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్



ఈ కేసులో తనను ఇంప్లీడ్ చేయాలని పిటిషన్ దాఖలు

బాధితుడిగా తన వాదనలు వినాలని కోర్టుకు విజ్ఞప్తి

కేసును కొట్టివేయాలన్న రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ వేళ ఈ పరిణామం

పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం, విచారణ వాయిదా

2



రేవంత్ సర్కార్ కుట్రలు

2

వారసత్వ కట్టడాలను కూల్చేసే పన్నాగం

బొగ్గు గని ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి

లేకుంటే పెద్ద ఎత్తున మేం ఉద్యమిస్తాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో భూములు దోచుకోవడం అయిపోయింది. ఇక భూముల లోపల ఉన్న సంపద దోచుకొని, వారసత్వ కట్టడాలను కూల్చడానికి రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ మేరకు ఎక్స్ లో ఆరోపించారు. రామప్ప దేవాలయానికి అతి సమీపంలో ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం దారుణమని అన్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 5 (సింగిడి)

నిబంధనలకు విరుద్ధంగా

సీఈసీ నిర్ణయాలు

ఫారం 6ను చట్టవిరుద్ధంగా, ఏకపక్షంగా మార్చారు

మార్చారనేది నిస్సందేహంగా రుజువైంది.. సిఈసి జ్ఞానేష్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

ఫారమ్-6 మార్పులపై రాహుల్ తీవ్ర విమర్శలు



2

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో ఫారమ్-6 మార్పులను తాము ఆమోదించలేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసిన వేళ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై లోకసేభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జ్ఞానేశ్ కుమార్ నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ఫారమ్-6లో మార్పులు చేశారని ఆరోపించారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (సింగిడి)

యెమెన్‌లో అంతర్యుద్ధం

హౌతీల గుప్పిట్లోకి కీలక ప్రాంతాలు

తుర్బా నగరం హౌతీలు స్వాధీనం

మరో సిటీని దక్కించేందుకు యత్నం

భారీ సైనిక చర్యను ప్రకటించిన యెమెన్

2



ఒక్కో ఉద్యోగికీ

రూ.1,10,250 బోనస్

2

సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బొనాంజా

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన



దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 5 (సింగిడి)



సర్కారీ బడి కోసం

రూ. 3.5 కోట్లకు పైగా విరాళాలు!

పైవేట్ స్కూళ్లకు పోటీగా ప్రభుత్వ బడులు

2

అధునాతన రీతిలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా 'ప్రాజెక్ట్ 511'

ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులను ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా అధునాతన రీతిలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా 'ప్రాజెక్ట 511' చేస్తున్న క ఖికి హైదరాబాద్ దాతలు అండగా నిలిచారు. హైదరాబాద్ రౌండ్ టేబుల్ 8 ఛారిటబుల్ ట్రస్ట్ తో త్వంలో నిర్వహించిన 9వ 'ఫుడ్ ఫర్ ఛేంజ్' ఫండ్‌రైజింగ్ గాలా ఈవెంట్ అత్యంత వైభవంగా ముగిసింది.

హైదరాబాద్, అక్టోబర్ 5(సింగిడి):



కేబీఆర్ పార్క్ చుట్టూ ఇక

శాశ్వతంగా వన్‌వే

జీహెచ్ఎంసీ కమిషనర్

కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే ట్రాఫిక్‌ను శాశ్వతం చేసిన జీహెచ్ఎంసీ

పాత ప్రాజెక్టులో మార్పులతో ప్రభుత్వానికి రూ.400 కోట్ల ఆదా

నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు కొత్త స్టీల్ ఫ్లైఓవర్

ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం

2

కేబీఆర్ పార్క్ వద్ద అండర్‌పాస్ కూడా

15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల

పెట్టుబడులు

2

భారత్- స్విస్ ద్వైపాక్షిక చర్చల వేళ ప్రకటించిన ప్రధాని మోదీ



భారత్– స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిదని కొనియాడారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ మేరకు సోమవారం దిల్లీలో ప్రధాన మంత్రి మోదీ, స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ సమావేశమై ద్వైపాక్షిక చర్చలు చేపట్టారు. కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పటిష్టం చేసేలా అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. రాబోయే 15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, పది లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు లక్ష్యంగా ప్రతిష్టాత్మక ఆర్థిక రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు.

-న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (సింగిడి)

ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో

'అమరజీవి జలధార' పథకం

ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

90 లక్షల కుటుంబాలకు కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం

రాయలసీమను హార్టికల్చర్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని హామీ

వివేకా హత్య, లిక్కర్ స్కామ్, ఇసుక కుంభకోణాలపై గొడ్డలి పార్టీ అధినేత సమాధానం చెప్పాలని డిమాండ్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ దశ, దిశ మార్చడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రొద్దుటూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి ఇక్కడి నుంచే పొద్దుపొడుపు అవుతుందని అన్నారు.

ప్రొద్దుటూరు (సింగిడి)



ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (సింగిడి)

కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఫారమ్-6లో చేసిన మార్పులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సవరించిన ఫారమ్-6కు తాము అనుమతి ఇవ్వలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని పూర్తిగా పరిశీలిస్తామని చెప్పారు.

ఫారమ్-6లో అసలు మార్పు జరిగిందా? జరిగితే ఎవరు చేశారు? అనే విషయాలను తేల్చాల్సి ఉందని కోర్టు తెలిపింది. దీనికి సంబంధించిన రికార్డులు తమ ముందుకు వచ్చిన తర్వాతే అంశాన్ని లోతుగా పరిశీలిస్తామని సీజేఐ చెప్పారు. ''సవరించిన ఫారమ్-6ను మేం ఆమోదించలేదు. ఇది స్పష్టం'' అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

అయితే ఫారమ్-6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే జత చేశామని వివరిస్తోంది. ఈ అదనపు ప్రకటనను జులైలో చేర్చారు. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల పాత ఓటరు జాబితా వివరాలను అనుసంధానించాల్సి ఉంటుంది.

ఫారమ్-6 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960లో భాగం. ఈ నిబంధనల్లో మార్పులు చేయాలంటే అధికారికంగా సవరణ చేయాల్సి ఉంటుంది. సెప్టెంబరు 29న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఈ అంశాన్ని లేవనెత్తారు. ఫారమ్-6 మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని న్యాయశాఖ ఆర్టీఐ సమాధానంలో చెప్పినట్లు ఆయన తెలిపారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒంటరిగానే నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశంపైనా సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. గత 10 నెలల్లో 'సర్'కు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఇటీవల ఓ కథనం వెలువడిన విషయం తెలిసిందే.



కేంద్ర మంత్రులకు బీజేపీ షాక్..

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (సింగిడి)

ఉత్తరప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అనూహ్య నిర్ణయం తీసుకుంది. పదవీకాలం ముగియనున్న ఇద్దరు కేంద్ర మంత్రులతో సహా ఏ ఒక్క సిట్టింగ్ ఎంపీకి తిరిగి అవకాశం కల్పించకుండా, ఎనిమిది మంది కొత్త ముఖాలను బరిలోకి దింపింది. ముఖ్యంగా కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పురి, బీఎల్ వర్మలను పక్కనపెట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉత్తరప్రదేశ్ నుంచి ఖాళీ అవుతున్న 10 రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 16న పోలింగ్ జరగనుంది. అసెంబ్లీలోని బలాబలాల ప్రకారం బీజేపీ ఎనిమిది, సమాజ్‌వాదీ పార్టీ రెండు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ తన ఎనిమిది మంది అభ్యర్థుల జాబితాను సోమవారం విడుదల చేసింది. ధర్మపాల్ సింగ్, రాధాకాంత్ ఓఝా, ప్రకాశ్ పాల్, విద్యాసాగర్ సోన్‌కర్, గోపీ కృష్ణ పాండే, ప్రియాంక సింగ్ రావత్, రామ్ ప్రతాప్ సింగ్ చౌహాన్, శ్రుతి గంగ్వార్‌లను అభ్యర్థులుగా అధిష్ఠానం ప్రకటించింది.

2027 ఎన్నికలే లక్ష్యంగా ఎంపిక

2027లో జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ ఈ అభ్యర్థులను ఎంపిక చేసినట్లు స్పష్టమవుతోంది. సామాజిక సమీకరణాలతో పాటు పార్టీ సంస్థాగత అనుభవానికి ఇందులో పెద్దపీట వేశారు. ఈ జాబితాలో ముగ్గురు ఓబీసీ, ఇద్దరు షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ), ముగ్గురు అగ్రవర్ణాల అభ్యర్థులు ఉన్నారు. వీరిలో ఇద్దరు మహిళలకు అవకాశం కల్పించడం విశేషం.

బారాబంకి మాజీ ఎంపీ ప్రియాంక సింగ్ రావత్, ఝార్ఖండ్ గవర్నర్ సంతోష్ గంగ్వార్ కుమార్తె శ్రుతి గంగ్వార్‌లను మహిళా అభ్యర్థులుగా ఎంపిక చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాశ్ పాల్, ప్రముఖ దళిత నేత, మాజీ ఎంపీ విద్యాసాగర్ సోన్‌కర్, అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండుసార్లు పనిచేసిన రాధాకాంత్ ఓఝా వంటి వారికి ఈ జాబితాలో చోటు దక్కింది. ఈ నిర్ణయంతో పార్టీలో కింది స్థాయి నుంచి పనిచేస్తున్న వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు బీజేపీ సంకేతాలు పంపింది.

సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 2015 నాటి ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారు, నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన వాదనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా అదనపు వాదనలు వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని స్టీఫెన్‌సన్ తన పిటిషన్‌లో కోరారు. ప్రధాన ఫిర్యాదుదారుగా తన వాదనలను వినడం నిష్పక్షపాత విచారణకు అత్యంత కీలకమని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ ఇంప్లీడ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. 2015 జూన్‌లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేసేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) రూ. 50 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి సహా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు నగదును స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆడియో, వీడియో రికార్డింగులను కీలక ఆధారాలుగా పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న తరుణంలో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో తెలుగు రాష్ట్రాల రాజకీయ, న్యాయ వర్గాల్లో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణలో ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

సర్కారీ బడి కోసం రూ. 3.5 కోట్లకు పైగా విరాళాలు!



జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నగరం నలుమ¶ల నుంచి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, నూతన స్టార్టప్ నిర్వాహకులు, సామాజిక వేత్తలు, దాతలు పాల్గొని విరాళాలు అందించారు. ఈ నిధుల సేకరణ కార్యక్రమం ద్వారా రూ.3.5 కోట్లకు పైగా విరాళాలు వసూలయ్యాయి. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట పరిధిలో ఉన్న గౌళిదొడ్డి ప్రభుత్వ పాఠశాలను రూ. 7.75 కోట్ల అంచనా వ్యయంతో సమగ్రంగా అభివ ద్ధి చేసేందుకు ఈ విరాళాలను వినియోగించనున్నారు. ఈ నూతన మోడల్ క్యాంపస్ ద్వారా సుమారు 840 మంది విద్యార్థులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. నూతనంగా రూపుదిద్దుకోనున్న గౌళిదొడ్డి ప్రభుత్వ పాఠశాల క్యాంపస్‌లో 20 మోడల్ తరగతి గదులు, అత్యాధునిక లైబ్రరీ, సైన్స్ మరియు కంప్యూటర్ లాబొరేటరీలు, విశాలమైన డైనింగ్ హాల్, కిచెన్, యాంఫీ థియేటర్, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ఫుట్‌బాల్ కోర్ట్ మరియు ఆహ్లాదకరమైన కోర్ట్‌యార్డ్‌లు నిర్మించనున్నారు. ఇది విద్యార్థులకు కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, ఇతర స జనాత్మక కార్యకలాపాల్లో కూడా రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ నిధుల సేకరణ సాయంత్రంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీ.వీ. ఆనంద్; ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డ సలహాదారు కే. రామక ష్ణారావు, ఐఏఎస్; ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఐఏఎస్; ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, ఐఏఎస్; టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్; మరియు ఇంధన శాఖ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, ఐఏఎస్‌లతో పాటు పలువురు కార్పొరేట్ దిగ్గజాలు, ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 'ప్రాజెక్ట 511' గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ హుస్సేన్ చాన్ మాట్లాడుతూ.. "సమాజానికి తిరిగి ఇచ్చే క్రమంలో హైదరాబాద్ ఎప్పుడూ ముందుంటుంది. పిల్లల భవిష్యత్తు కోసం దాతలు చూపుతున్న నిబద్ధతకు 'ఫుడ్ ఫర్ ఛేంజ్' ఒక నిదర్శనం. గౌళిదొడ్డి క్యాంపస్ ప్రాజెక్టమా సంస్థ చేపట్టిన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటి. ఒక మంచి ఆశయం కోసం సమాజమంతా ఏకమైనప్పుడు ఏదీ అసాధ్యం కాదని రూ. 3.5 కోట్లకు పైగా వచ్చిన విరాళాలు నిరూపించాయి" అని హర్షం వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలుగా విద్యా రంగానికి సేవలు: 2003వ సంవత్సరంలో హైదరాబాద్ రౌండ్ టేబుల్ 8 ద్వారా ప్రారంభమైన 'ప్రాజెక్ట 511' గత 23 ఏళ్లుగా తెలంగాణవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మారుస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రంలోని 1,319 ప్రభుత్వ పాఠశాలల్లో 4 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఇది నేరుగా లబ్ధి చేకూర్చింది. 142 నూతన తరగతి గదులు, 797 పరిశుభ్రమైన టాయిలెట్ బ్లాకులో, 310 సైన్స్ ల్యాబ్‌లు, 30,834 డ్యూయల్ డెస్క్‌లు (బెంచీలు), 718 టీచింగ్ కిట్‌లను ఈ సంస్థ పాఠశాలలకు అందించింది. అంతే కాకుండా తరగతి గదుల డిజిటలైజేషన్, స్కూల్ ఫర్నిషింగ్, ఇంగ్లీష్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌ల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తోంది. గౌళిదొడ్డి మోడల్ స్కూల్ నిర్మాణంలో భాగస్వామ్యమై విరాళాలు అందించాలనుకునే వారు వెబ్‌సైట్‌ను సందర్శించి తమ వంతు సహకారాన్ని అందించవచ్చని నిర్వాహకులు కోరారు.

15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు



స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు.

సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు అత్యంత కీలకం: మోదీ

ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన, సంప్రదింపులు, దౌత్యం పట్ల భారత్– స్విట్జర్లాండ్ ఒకే విధమైన నిబద్ధతను పంచుకుంటున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని పెంపొందించడానికి ఇరు దేశాలు తమ సహకారాన్ని కొనసాగిస్తాయని అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు అత్యంత కీలకమని ఇరు దేశాలు భావిస్తున్నాయని వ్యాఖ్యానించారు. "భారత్, స్విట్జర్లాండ్ రెండూ ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన, సంప్రదింపులు, దౌత్యాన్ని విశ్వసిస్తాయి. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం మేం కలిసి పనిచేస్తాం. ఉక్రెయిన్, పశ్చిమాసియా ఇలా ఎక్కడైనా శాంతి కోసం చేసే ప్రతి అర్థవంతమైన ప్రయత్నానికి భారతదేశం నిరంతరం మద్దతు ఇచ్చింది. పెరుగుతున్న ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు అవసరమనే విషయంలో కూడా మేమిద్దరం ఏకీభవిస్తున్నాం." అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు.భారత్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అమలు తర్వాత ద్వైపాక్షిక సంబంధాల్లో వేగం పెరుగుతుందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ఈ క్రమంలోనే అధ్యక్షుడు గై పార్మెలిన్‌ను ప్రశంసించారు. "స్విట్జర్లాండ్ అధ్యక్షుడికి స్వాగతం పలకడం నాకు చాలా సంతోషంగా ఉంది. అన్నింటికంటే ముందు భారత్– స్విట్జర్లాండ్ సంబంధాల పట్ల ఆయన నిబద్ధతను నేను అభినందిస్తున్నాను. గత ఏడాది అక్టోబర్‌లో ఆయన వ్యక్తిగత మద్దతుతోనే మేము దేశాలతో చారిత్రాత్మక వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై సంతకం చేశాం. యూరోపియన్ ఆర్థిక కూటమితో భారతదేశం కుదుర్చుకున్న మొదటి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇదే." అని ప్రధాని మోదీ అన్నారు.

ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో

'అమరజీవి జలధార' పథకం

ఈ సభ వేదికగా రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మక 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్ 2.0) పథకానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తూ, పలు కీలక అంశాలపై ప్రతిపక్ష నేతకు సవాల్ విసిరారు.

గ్రామీణ తాగునీటి కష్టాలకు 'అమరజీవి జలధార'తో చెక్

సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ రోజు ప్రొద్దుటూరులో ఈ బృహత్కార్యక్రమాన్ని ప్రారంభించాం. తెలుగు జాతి కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి స్ఫూర్తితో ఈ పథకానికి 'అమరజీవి జలధార' అని పేరు పెట్టాం. నీళ్లు తాగిన ప్రతిసారీ ఆయన త్యాగం గుర్తు కురావాలి. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 3 కోట్ల 30 లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. మహిళల నీటి కష్టాలు తీరడంతో పాటు వారి శ్రమ, సమయం, ఖర్చు ఆదా అవుతాయి" అని వివరించారు. గత ప్రభుత్వం కేంద్రం నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయిందని, ఇతర రాష్ట్రాలు వేల కోట్లు వినియోగించుకుంటే, గొద్దలి పార్టీ కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు.

రాయలసీమ దశ మార్చేస్తాం.. రత్నాల సీమగా తీర్చిదిద్దుతాం

రాయలసీమ అభివృద్ధిపై తనకున్న దార్శనికతను వివరిస్తూ, "ఒకప్పుడు కరువు సీమ, రాళ్ల సీమగా పిలిచిన ఈ ప్రాంతాన్ని రత్నాల సీమగా, దేశంలోనే అగ్రగామిగా నిలబెడతాం. మదనపల్లెలో లక్ష కోట్ల రూపాయలతో ప్రపంచానికి ఒక హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసే కార్యక్రమానికి ఇప్పటికే శ్రీకారం చుట్టాం. రెండేళ్లలో రూ.24,000 కోట్లు ఖర్చు చేశాం. గొద్దలి పార్టీ ఐదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే. తేడా మీరే గమనించండి" అని అన్నారు.

"రాయలసీమలో కేవలం హార్టికల్చర్ మాత్రమే కాదు, రాబోయే రెండేళ్లలో నెలకు రెండు శాటిలైట్లను ఇక్కడి నుంచే ప్రయోగించేలా స్పేస్ టెక్నాలజీ, పుట్టపర్తి నుంచి శత్రుదేశాల గుండెల్లో వణుకు పుట్టించే ఐదో తరం ఫైటర్ జెట్‌లను తయారు చేసే ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, స్టీల్, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి ఎన్నో పరిశ్రమలు రానున్నాయి. ఒకప్పుడు స్వర్ణగిరిగా పిలిపించుకున్న జొన్నగిరిలో మళ్లీ బంగారు గనులు వచ్చాయి. రాయలసీమ సత్తా ఇది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయి. బుల్లెట్ రైళ్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ తయారీ పరిశ్రమ కూడా ఇక్కడికే వస్తుంది. ఈ ప్రాంత యువత బుల్లెట్‌లా దూసుకుపోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

పవన్ కల్యాణ్ నాయకత్వంలో పల్లెల ప్రగతి

కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పనితీరును చంద్రబాబు ప్రశంసించారు. "నా మిత్రుడు పవన్ కల్యాణ్ గ్రామీణాభివృద్ధికి కొత్త రూటు వేశారు. మరెక్కడా లేని విధంగా పవన్ కల్యాణ్ రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామసభలు పెట్టించారు. ఆయన నాయకత్వంలో రెండున్నర దశాబ్దాల తర్వాత 10 వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. పంచాయతీలకు రూ.4,136 కోట్ల నిధులు విడుదల చేయించాం. లక్షకు పైగా పంట కుంటలు, గోకులాలు ఏర్పాటు చేశారు. ఆయన నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కోసం ఐదేళ్లలో రూ.1.30 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నాం" అని ప్రకటించారు.

గొడ్డలి పార్టీకి సూటి ప్రశ్నలు.. ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలి

ఈ క్రమంలో గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. "ఈ కడప గడ్డ, ప్రొద్దుటూరు నుంచే సవాల్ విసురుతున్నా. వివేకానంద రెడ్డి హత్య కేసులో వాస్తవాలు బయటకు వచ్చాయి. అంతిమ లబ్ధిదారు ఎవరో తేలిపోయింది. రూ.40 కోట్ల సుపారీ గుట్టు విప్పింది. దీనిపై సమాధానం చెప్పే ధైర్యం ఉందా? లిక్కర్ స్కామ్‌లో వేల కోట్లు దోచిన అంతిమ లబ్ధిదారు కూడా నువ్వేనని అన్ని వేళ్లూ నీ వైపే చూపిస్తున్నాయి. సమాధానం చెప్పగలవా?" అని నిలదీశారు.

వైద్య రంగంలో ముగ్గురికి నోబెల్

మన మెదడు జ్ఞాపకాలను, భావోద్వేగాలను, ప్రవర్తనలను ఎలా నియంత్రిస్తుందనేది ఎన్నో శతాబ్దాలుగా ఒక పెద్ద మిస్టరీ. 20వ శతాబ్దంలో శాస్త్రవేత్తలు మెదడులోని ఏయే ప్రాంతాలు ఏయే పనులను ప్రభావితం చేస్తాయో పరిశోధించడం మొదలుపెట్టారు. కానీ, అప్పటి పద్ధతులతో కచ్చితమైన కారణాలను నిర్ధారించడం సాధ్యపడలేదు. వారి వద్ద ఉన్న మెదడు చిత్రం, ఎన్నో ప్రశ్నలతో, ఖాళీలతో నిండిన ఒక చిత్తుపటంగానే మిగిలిపోయింది. అయితే, ఆప్టోజెనెటిక్స్ రాకతో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. "ఒకప్పుడు కల అనుకున్న మెదడును మ్యాపింగ్ చేసే అవకాశాన్ని ఆప్టోజెనెటిక్స్ సాకారం చేసింది" అని నోబెల్ కమిటీ ఛైర్మన్ పెర్ స్వెన్నింగ్‌సన్ వ్యాఖ్యానించారు. ఈ అద్భుత ఆవిష్కరణకు పునాది వేసింది పీటర్ హెగెమాన్ జిజ్ఞాస. 'క్లామిడోమోనాస్' అనే ఒకే కణం కలిగిన నాచు (ఆల్గే) కాంతి ఉన్నవైపు ఎలా ఈదగలుగుతోందని ఆయన ఆలోచించారు. 2000ల ప్రారంభంలో, ఆయన తన సహచరుడు జార్జ్ నాజెల్‌తో కలిసి ఆ నాచు కణం ఉపరితలంపై 'ఛానెల్‌రోడాప్సిన్' అనే ఒక ప్రత్యేకమైన ప్రొటీన్‌ను కనుగొన్నారు. దీనిపై నీలి రంగు కాంతి పడినప్పుడు, ఆ ప్రొటీన్‌లో ఒక మార్గం (ఛానెల్) తెరుచుకుని, అయాన్లు కణం లోపలికి ప్రవహించి ఒక విద్యుత్ సంకేతాన్ని సృష్టిస్తాయని వారు గుర్తించారు. ఈ ప్రొటీన్‌ను ఏ కణంలో ప్రవేశపెట్టినా, ఆ కణం కాంతికి స్పందించేలా మారుతుందని నిరూపించారు. ఈ పరిశోధనను కార్ల్ డీస్సెరోత్ మరో స్థాయికి తీసుకెళ్లారు. ఆయన ఛానెల్‌రోడాప్సిన్ జన్యువును ఎలుకల మెదడులోని నరాల కణాలలోకి ప్రవేశపెట్టారు. ఆ తర్వాత వాటిపై నీలి కాంతిని ప్రసరింపజేసి, నరాల సంకేతాలను విజయవంతంగా ప్రేరేపించగలిగారు. 2005లో ఆయన ఈ ప్రయోగాన్ని ప్రచురించగా, రెండేళ్ల తర్వాత 2007లో బతికున్న ఎలుకల మెదడులో ఈ 'కాంతి ఆధారిత స్విచ్' పనిచేసేలా చేసి సంచలనం సృష్టించారు.

ప్రస్తుతం 'ఆప్టోజెనెటిక్స్' అని పిలుస్తున్న ఈ పద్ధతి ప్రపంచవ్యాప్తంగా వేగంగా ప్రాచుర్యం పొందింది. దీనిని ఉపయోగించి పరిశోధకులు నిర్దిష్ట జ్ఞాపకాలు, భయం, ఆనందం వంటి భావోద్వేగాలు, ప్రవర్తనలను నియంత్రించే నాడీ వలయాలను (న్యూరల్ సర్క్యూట్స్) ఛేదిస్తున్నారు. ఇది మానసిక, నాడీ సంబంధిత వ్యాధులపై మన అవగాహనను పెంచుతోంది. వైద్య రంగంలో, దృష్టి లోపం ఉన్నవారికి తిరిగి చూపును అందించే ప్రయత్నాలలో ఈ పద్ధతిపై ప్రయోగాలు జరుగుతున్నాయి.

ఆప్టోజెనెటిక్స్ ఆవిష్కరణ మన మెదడుపై ఉన్న అవగాహనను సమూలంగా మార్చేసింది. ఈ సాంకేతికత సాయంతో ప్రతిరోజూ కొత్త ఆవిష్కరణలు వెలుగులోకి వస్తూ, మానవాళి ముందున్న అతిపెద్ద రహస్యాలలో ఒకటైన మన మెదడు పని తీరును అర్థం చేసుకోవడానికి మార్గం సుగమం చేస్తున్నాయి.

ఒక్కో ఉద్యోగికీ

రూ.1,10,250 బోనస్

రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయమైనది. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. సింగరేణి బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదు. సింగరేణి పరిశ్రమ మన తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం. లక్షలాది కుటుంబాలకు జీవనాధారం. దేశాభివ ద్ధిలో, తెలంగాణ అభివ ద్ధిలో కీలక భాగస్వామి అని అన్నారు. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివ ద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సింగరేణికి ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ముందస్తు దసరా, దీపావళి సుభాకాంక్షలను కిషన్ రెడ్డి తెలియజేశారు.

యెమెన్‌లో అంతర్యుద్ధం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (సింగిడి):

యెమెన్‌లో అంతర్యుద్ధం రోజు రోజుకూ ఉద్ధ తమవుతోంది. సౌదీ అరేబియా, ఇరాన్ మద్దతున్న హౌతీ రెబల్స్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జులైలో ముగిసిన తర్వాత పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. హౌతీలపై భారీ సైనిక చర్యను స్థానిక ప్రభుత్వం ప్రకటించగా... దీనికి ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. హూతీలు మరింత భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నారు. కీలకమైన తుర్బా పట్టణాన్ని తమ నియంత్రణలోకి తెచ్చుకున్నట్టు ప్రకటించారు. అటు, యెమెన్ ప్రభుత్వానికి మద్దతుగా సౌదీ నేత త్వంలోని సంకీర్ణ దళాలు.. హూతీల స్థావరాలపై విరుచుకుపడుతున్నాయి. మరోవైపు, యెమెన్‌లోని 3 అతిపెద్ద నగరమైన తైజ్‌లోకి చొచ్చుకెళ్లేందుకు హౌతీలు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే స్థానిక ప్రభుత్వానికి కేంద్రంగా ఉన్న ఏడెన్‌ను, తైజ్‌ను కలిపే కీలక రహదారిపై తుర్బా ఉంది. తైజ్‌ను హౌతీల నుంచి రక్షించే ప్రభుత్వ బలగాలకు కీలక స్థావరంగా ఉంటూ వచ్చింది. అంతకుముందు తైజ్ శివార్లలోని అనేక ప్రాంతాలను హౌతీలు స్వాధీనం చేసుకున్నారు. గత నెలఎర్ర సముద్రంలోని పోర్టు సిటీ మోఖా, బాబ్ ఎల్ మండెబ్ జల సంధిని తమ నియంత్రణలోకి తెచ్చుకున్న విషయం తెలిసిందే. మరోవైపు, హూతీల నియంత్రణలో ఉన్న భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా 'డాన్ ఆఫ్ యెమెన్' రిట స్థానిక ప్రభుత్వం భారీ సైనిక చర్యను చేపట్టింది. ఈ క్రమంలోనే బాబ్ ఎల్ మండెబ్ జలసంధిపై తాము పైచేయి సాధించామని తెలిపింది. తీరప్రాంత పట్టణం ధుబాబ్, దాని సమీపంలోని విమానాశ్రయాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. భారీ నిరసనల కారణంగా 3 దశాబ్దాలకుపైగా సాగిన అలీ అబ్దుల్లా సలే పాలనకు 2012లో తెరపడింది. ఆధునిక యెమెన్ చరిత్రలో అత్యంత కీలకమైన రాజకీయ నేతగా గుర్తింపు పొందారు.

కేబీఆర్ పార్క్ చుట్టూ ఇక శాశ్వతంగా వన్‌వే

హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న వన్-వే ట్రాఫిక్ విధానాన్ని శాశ్వతం చేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సోమవారం ప్రకటించారు. దీనితో పాటు, ఈ ప్రాంతంలో గతంలో ప్రతిపాదించిన హెచ్-సిటీ ఇన్‌ఫ్రా పనుల్లో కొన్నింటిని రద్దు చే

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నాచారం, అక్టోబర్ 5(సింగిడి): నాచారం సర్కిల్ నాచారం మరియు హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లలో సుమారు కోటి రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. సాయినగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి రూ. 9 లక్షలు, శ్రీ రాఘవేంద్ర నగర్‌లో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణానికి రూ. 13 లక్షల నిధులు, కౌండిన్య నగర్‌లో 33.8 లక్షల సిమెంట్ రోడ్డు నిర్మాణంతో పాటు భవాని నగర్ లో 47.8 లక్షల రూపాయల మిగిలిన సిమెంట్ రోడ్ల నిర్మాణం కొరకు, మరియు రాఘవేంద్ర నగర్‌లోని శివ నర్సింగ్ హోమ్ వెనుక వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు సుమారు రూ. 20 లక్షల నిధులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాచారం, హెచ్ఎంటీ నగర్ డివిజన్లలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ సాయి పృథ్వి, ఏఈ సూరజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు విజయ్ కుమార్, రామారావు, జలమండలి మేనేజర్ రోహిత్, భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, సాయినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కౌండిన్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్, సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి ఘాట్ రోడ్డులో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5(సింగిడి): వికారాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని అనంతగిరి ఘాట్ రోడ్డు మృత్యుకూపంగా మారుతోందని, ఇక్కడ నిత్యం జరుగుతున్న ప్రమాదాలపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం వెంటనే స్పందించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. శనివారం జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడి వికారాబాద్‌లోని ఈశా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను ఆదివారం బీఎస్పీ పార్టీ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా పార్టీ చేవెళ్ళ పార్లమెంట్ ఇంచార్జీ సయ్యద్ అమీర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వ్యక్తిగతంగా పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ప్రభుత్వమే బాధితులకు పూర్తి వైద్య ఖర్చులు భరించి ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఘాట్ రోడ్డులో భారీ వాహనాలు బోల్తా పడటంతో పెద్ద సంఖ్యలో జనాలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ, ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఎలాంటి కనీస చర్యలు తీసుకోవడం లేదని, ప్రమాదాల నివారణకు ఎన్నో సాంకేతిక మార్గాలు అందుబాటులో ఉన్నా, ఎక్కడా వాటిని పరిగణలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత ప్రమాదకరమైన ఈ ఘాట్ రోడ్డులో కనీస హెచ్చరిక సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. అనంతగిరి ఘాట్ రోడ్డులో నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్న ప్రతి మరణానికి ముమ్మాటికీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఎస్పీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటికైనా యంత్రాంగం మొద్దునిద్ర వీడి తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు ఘాట్ రోడ్డు వెంబడి ప్రమాద హెచ్చరిక బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని, వాహనాల వేగాన్ని తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లతో పాటు ఆధునిక సాంకేతిక భద్రతా చర్యలను అమలు చేయాలన్నారు. ఘాట్ రోడ్డులో భారీ వాహనాల రాకపోకలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రమాదాల నివారణకు శాశ్వత ప్రాతిపదికన ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ వికారాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఫిరంగి జనార్ధన్, వికారాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు మహేందర్, యు. రమేష్ బాబు కొడంగల్ నియోజకవర్గం ఇన్చార్జ్, శ్రీనివాస్ కొడంగల్ నియోజకవర్గం అధ్యక్షులు, ఎం. వెంకటేశం ఉపాధ్యక్షులు, బి. కేశవులు ప్రధాన కార్యదర్శి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5(సింగిడి): ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా సేవలం దిస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై, ప్రభుత్వ పథకాల అమలుపై నిర్భయంగా వార్తలు రాస్తూ ప్రజల పక్షాన నిలబడే జర్నలిస్టుల జీవితాలు నేడు అనేక ఇబ్బందుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలను కేటాయించాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం, హెల్త్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో జాప్యాన్ని నివారించాలని, వృత్తిపరంగా వేధింపులకు గురవుతున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

కేసులకు భయపడేది లేదు

రెవిన్యూ, పోలీస్ అధికారులు గ్రామంలో విచారణ జరపాలి



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5(సింగిడి): వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలోని కొందరు వ్యక్తులు దళితుల ఎదుగుదలను ఓర్వలేకపోతున్నారని గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేశారు. కరీంపూర్ గ్రామానికి చెందిన ప్రజలు గ్రామంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రసంగించారు. కరీంపూర్ గ్రామానికి చెందిన ప్రజలందరం సుందరి అనిల్ వెంటే ఉంటామని అన్నారు. అనవసరంగా సుందరి అనిల్ పై కేసులు పెట్టడం సరికాదని అన్నారు. సుందరి అనిల్ పై కేసు పెట్టేముందు ఆయన ఎలాంటి వారో తెలుసుకోవాలని అన్నారు. 2007లో జరిగిన భూమి విషయంలో గ్రామానికి చెందిన కొందరు భూ బకాసురులు అనవసరంగా సుందరి అనిల్ పై తప్పుడు కేసులు బనాయించి రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. జెడ్ పి టి సి, ఎంపీటీసీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కావాలనే సుందరి అనిల్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కరీంపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత సుందరి అనిల్ కే దక్కుతుందని అన్నారు. సుందరి అనిల్ పై కేసులు పెట్టుడు మానుకొని గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అన్నారు. కొందరు వ్యక్తులు సందుల్లో ఉంటూ అనిల్ పై కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. సుందరి అనిల్ మచ్చలేని నాయకుడని, ప్రతి కుటుంబంలో ఒకడిగా మెదులుకునే వారని అన్నారు. సుందరి అనిల్ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మండిపడ్డారు. గ్రామాన్ని అన్నివిధాలుగా నాశనం చేసిన వ్యక్తులు ఇప్పుడు సుందరి అనిల్ పై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామంలో పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో గ్రామంలో విచారణ చేపట్టి న్యాయ అన్యాయాలను వెలికి తీయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షబానా సాధక్ పటేల్, ఉప సర్పంచ్ మైసయ్య, సుందరి బందయ్య, మహమ్మద్ మహబూబ్, సీనియర్ నాయకులు కరీం, కే నర్సింలు, మాజీ సర్పంచ్ సయ్యద్ ఫక్రుద్దీన్, హైమద్ హుస్సేన్, రషీద్, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు కుమార్, సిద్దిక్, వార్డ్ మెంబర్లు బిచ్చన్న, బందయ్య, సామెల్, కిష్టయ్య, లక్ష్మణ్, కేలక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'సేవా సంకల్ప్ అభియాన్'

- ఆరోగ్య కేంద్రం ఆవరణలో శ్రమదానం చేపట్టిన బీజేపీ శ్రేణులు
- పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత
- బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఎన్. నర్సింగ్ గౌడ్





రామచంద్రపురం, అక్టోబర్ 5(సింగిడి): బీజేపీ అధిష్ఠానం పిలుపు మేరకు చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్ర పురం 268వ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. రామచంద్రపురం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎన్. నర్సింగ్‌గౌడ్‌నేతృత్వంలో పార్టీశ్రేణులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు, వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. రోగులకు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రాంగణమంతా బ్లీచింగ్ పౌడర్ చల్లించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించారు. ఈ సందర్భంగా బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఎన్. నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ: "ప్రజలకు ప్రాణవాయువు లాంటి వైద్య సేవలు అందించే ఆరోగ్య కేంద్రం పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాలి. రోగాలు నయం కావాల్సిన ఆసుపత్రి ప్రాంగణమే అపరిశుభ్రంగా ఉంటే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. అందుకే సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రథమ ప్రాధాన్యతగా స్థానిక పీహెచ్‌సీని ఎంచుకుని స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టాం. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి పౌరుడి నైతిక బాధ్యత. ముఖ్యంగా వర్షాకాలం ముగిసిన తర్వాత డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన రామచంద్రపురం నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, సమాజ సేవ కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి శ్రమదానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నర్సింగ్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ బిజెపి నాయకులు, గ్రామపెద్దలు, స్థానిక కాలనీ వాసులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

డీజేఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

మంత్రి దామోదర రాజనర్సింహతో డీజేఎఫ్ నాయకుల భేటీ

వ్యవస్థాపకులు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు మహాసభల ఏర్పాట్లపై చర్చ



సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 5(సింగిడి): దళిత జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, హక్కుల సాధన కోసం దళిత జర్నలిస్ట్ ఫోరం (డీజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర మహా సభలను విజయవంతం చేసేందుకు నాయకులు కార్యాచరణను ముమ్మరం చేశారు. డీజేఎఫ్ వ్యవస్థాపకులు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు డీజేఎఫ్ నాయకులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, జిల్లా అధ్యక్షుడు రామని అశోక్, సలహాదారుడు కిషన్ రావు తదితరులు మంత్రిని కలిసి రాష్ట్ర మహాసభల నిర్వహణకు సంబంధించిన అంశాలను వివరించారు. రాష్ట్ర మహాసభల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ, వివిధ జిల్లాల నుంచి జర్నలిస్టుల భాగస్వామ్యం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై మంత్రి దామోదర రాజనర్సింహతో చర్చించినట్లు డీజేఎఫ్ నాయకులు తెలిపారు.

దళిత జర్నలిస్టుల సమస్యలకు ప్రాధాన్యం

రాష్ట్రంలోని దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన భద్రత, అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత వంటి అంశాలపై కూడా చర్చించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. డీజేఎఫ్ వ్యవస్థాపకులు కాశపోగు జాన్ నాయకత్వంలో దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఫోరం నిరంతరం పనిచేస్తోందని నాయకులు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఫోరం కార్యకలాపాలను విస్తరించి, దళిత జర్నలిస్టులను ఒకే వేదికపైకి తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

భవిష్యత్ కార్యాచరణపై దృష్టి

రాష్ట్ర మహాసభల్లో దళిత జర్నలిస్టుల సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్లు నాయకులు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి, సామాజిక బాధ్యత వంటి అంశాలకు మహాసభల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు రాష్ట్ర, ఉమ్మడి జిల్లా, జిల్లా స్థాయి నాయకులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని డీజేఎఫ్ నాయకులు, సభ్యులు, దళిత జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పదవి విరమణతో బాధ్యత పెరుగుతోంది

అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5(సింగిడి): పదవి విరమనతో బాధ్యత మరింతగా పెరుగుతోందని నవాబుపేట అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు అన్నారు. జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం గంగ్యాడ గ్రామానికి చెందిన బి వెంకటేశ్వర్‌రావు జనరల్ మేనేజర్ తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ హైదరాబాద్‌గా పదవి విరమణ పొందిన సందర్భంగా ఆదివారం విడికోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జీ ఎం దంపతులను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఆనందంతో పాటు సంఘం నాయకులు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన వెంకటేశ్వర్‌రావు అనుభవాన్ని సమాజహితం కోసం వినియోగించాలని కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, పూలే, జగ్జివన్ రామ్ విగ్రహాలకు సంబంధించిన ఫ్లాట్ ఫారం, దిమ్మె నిర్మాణానికి స్వంత ఖర్చులతో నిర్మాణం చేయించారని తెలిపారు. అదేవిధంగా అంబేద్కర్ భావజాలన్ని అశ్వాదిస్తూ దళితుల అభ్యున్నతికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆనందం, నాయకులు సీనియర్ చంద్రశేఖర్, శివరాజ్, జాన్ రత్నం, పద్మారావు, అంజయ్య,లక్ష్మణ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 6న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

- విద్యార్థులు సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలి : మహేష్ మాదిగ
- ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమావేశం



సంగారెడ్డి, ప్రతినిధి, అక్టోబర్ 5(సింగిడి): విద్యార్థులు విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకుని హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని ఎంఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మహేష్ మాదిగ పిలుపు నిచ్చారు. అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని కోరారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జూనియర్ వొకేషనల్ కాలేజీలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాదిగ మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే సామాజిక సమస్యలపై స్పందిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ చేపట్టిన పలు ఉద్యమాల గురించి విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా ఎస్సీ ఉపవర్గీకరణ కోసం సాగిన సుదీర్ఘ పోరాటం సామాజిక న్యాయం సాధనలో కీలకమైనదని తెలిపారు. 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు అధికారం ఉందని ఇచ్చిన తీర్పు చారిత్రాత్మక పరిణామమని పేర్కొన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు మెరుగైన చికిత్స అందించేందుకు చేపట్టిన ఉద్యమాలు ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. అలాగే బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు తదితర సామాజిక సమస్యలపై కూడా ఉద్యమాలు నిర్వహించినట్లు వివరించారు. విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎంఎస్ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సభకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరుతూ 'చలో హైదరాబాద్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జూనియర్ వొకేషనల్ కాలేజీ ఎంఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ:

అధ్యక్షుడు: ఆర్. సాయికుమార్, ఉపాధ్యక్షుడు: దత్తు, కార్యదర్శి: అఖిల్, సహాయ కార్యదర్శి: ప్రణతి, కార్యవర్గ సభ్యురాలు: లక్ష్మి, కార్యవర్గ సభ్యుడు: బద్రినాథ్, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కళాశాలలో విద్యార్థులను సంఘటితం చేస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. కళాశాల స్థాయిలో ఎంఎస్ఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నడిమిదొడ్డి సాయికృష్ణతో పాటు ఎంఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓట్ల నమోదులో పార్టీ నాయకులు సమన్వయంతో పాల్గొనాలి



- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలి
- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5(సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజుల రామారం డివిజన్ యండమూడి లేఔట్ కమ్యూనిటీ హాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సుకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియ మొదట మన ఇంటి నుంచి ప్రారంభమవ్వాలన్నారు. మన ఇళ్లలోని పట్టభద్రులతోపాటు కాలనీ, డివిజన్ తో పాటు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి ఇళ్లలో పట్టభద్రులను గుర్తించి ఓటర్ నమోదు చేపించాలి. గతంలో ఓట్లు వేసిన పట్టభద్రులు కూడా తిరిగి ఓటర్ నమోదును చేయించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలి. రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వాన్ని తిరిగి 70 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారని, గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రగతి ప్రధాన నడిపించినట్లు గుర్తు చేశారు. నేడు ప్రభుత్వ వైఫల్యాలు, పాలనలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, యువతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్న తీరును ప్రజలకు వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషిచేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో మంచి మెజారిటీ కుత్బుల్లాపూర్ నుంచి సాధించేలా నాయకులు, కార్యకర్తలకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు చందు గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి పార్టీ అభివృద్ధికి మరింత కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, సంక్షేమ సంఘాల కార్యవర్గ సభ్యులు, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, మసూద్ అలీ, మూసా ఖాన్, ఇబ్రహీం బేగ్, బోయిని మహేష్, చెట్ల వెంకటేష్, లక్ష్మణ్, నాగేష్, సాయిబాబా, చిన్నా చౌదరి, ప్రవీణ్ పోతినేని, అజయ్, సాజిద్, భాస్కర్ ముదిరాజ్, తౌర్య నాయక్, చందు గౌడ్, జునైద్, సాధుల వేణు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పడి హారతి మహోత్సవంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 5(సింగిడి): శ్రీ అన్నపూర్ణ కుటీరం భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన పడి హారతి మహోత్సవ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తి, ఆధ్యాత్మికత మనలో క్రమశిక్షణ, సేవాభావం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికీ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు, గురు స్వాములు, శ్రీ అన్నపూర్ణ కుటీరం భక్త బృందం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5(సింగిడి): వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతగిరిపల్లి వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులనుమున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి పరిశీలించారు. పనులు న

ఎడిటోరియల్

Editorial

మానవ హక్కుల సంక్షోభంలో మహానగరాలు

పట్టణీకరణ దారితప్పి కోరలు చాస్తోంది. మహానగరాలు కురుసైపోతున్నాయి. పట్టణాలు కాలుష్య కేంద్రాలుగా వెలసిల్లుతున్నాయి. కూడు, గూడు, గుడ్డ అనబడే కనీస అవసరాలు పట్టణవాసులకు మయగ్యమైపోతున్నాయి. వరసల వరదలతో నగరాలు మునిగి పోతున్నాయి. పట్టణాల్లో ఊపిరి తీసుకోవడం కష్టం అవుతోంది. వలసదారులు మురికి వాడల్లో నివాసం పొందుతున్నారు. అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. నగరవాసుల వేగం పెరుగుతోంది, ఆరోగ్యం తరుగుతోంది. నగరాల్లో కనీస అవసరాలు తరిగి పోతున్నాయి. పట్టణాల్లో నివాస స్థలాలు, ఇండ్ల కొరత పట్టుతప్పుతోంది. అమానవీయ వాతావరణాల్లో మురికి కాలనీలు కంపును ఇంపుగా పీల్చుతున్నారు. వాతావరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం, ప్రజల ప్రాథమిక హక్కులు, గూడు లేని చీకటి బతుకులు లాంటి సంక్షోభాల విష వలయంలో పట్టణాలు విలవిల్లాడుతున్నాయి. ఒక వ్యక్తి నివసించే శాశ్వత స్థలాన్ని ఇల్లు లేదా నివాస స్థలం అని పిలుస్తాం.

ప్రపంచ నివాస దినోత్సవం-2026:

ఒక జీవి మనుగడ సాగించడానికి అవసరమైన అన్ని పర్యావరణ పరిస్థితులను ఒక ఆవాస స్థలం తీర్చుతుంది. ఒక నివాసంలో మనుగడ సాధించే మొక్కలు, జంతువులకు పరిశుభ్రమైన ఆహారం, నీరు, గాలి, వెలుతురు, ఆశ్రయం, సంతానోత్పత్తి లాంటి సదుపాయాలను మన నివాస స్థలం కల్పించాలి. ప్రజలందరికి తగినంత గృహ ఆవాసాలు, ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవితాలను కొనసాగించే హక్కులు ఉండాలి. 1985లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఒక్కరు నివసించడానికి మంచి ఆవాస అర్హత ఉండాలనే అవగాహన కల్పించడం కోసం 1986 నుంచి ప్రతి ఏట అక్టోబర్ మాస తొలి సోమవారం రోజు, అనగా 05 అక్టోబర్ 2026న ప్రపంచ దేశాలు "ప్రపంచ నివాస దినోత్సవం (వరల్డ్ హాబిటాట్ డే)" నిర్వహించికోవాలని సూచించింది. నగరాలు ఆర్థిక కార్యకలాపాలకు మాత్రమే కాకుండా అభివృద్ధి చోదక కేంద్రాలుగా నిలుస్తున్నాయి. ఉద్యోగ ఉపాధుల కొరతతో మెరుగైన జీవితాల వేటలో గ్రామీణ ప్రజలు నగరాలకు గుంపులు గుంపులుగా వలసలు వెళుతున్నారు. పట్టణాలు నివాస గృహాల కొరత సమస్యలతో సతమతం అవుతున్నాయి.

కనీస అవసరాలు దొరకని కారణంగా నగర పేదలు గుడిసెల్లో దుర్భర పరిస్థితుల్లో బతుకులు ఈడుస్తున్నారు. నగరాల్లో అసమానతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. కనీస మౌలిక సదుపాయాలు దొరకని కారణంగా పేదరికం, పట్టణ జనసాంద్రత పెరుగుతూ, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి.

కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037



భారతీయ శిక్షాస్మృతి సృష్టికర్త మెకాలే

అక్టోబర్ 6... ఐపిసి అమలు లోనికి వచ్చిన దినం
165 ఏళ్లుగా చెక్కు చెదరని మూల రూపం

భారతీయ శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ ఐ పి సి) భారత ప్రభుత్వ ధర్మ శాస్త్రం. భారత దేశంలో నేరాలు చేసిన వారికి దీనిని అనుసరిం చే శిక్ష వేస్తారు. ఇండియన్ పీనల్ కోడ్ (భారతీయ శిక్షాస్మృతి) 1860 – 1860 అక్టోబరు 6 నాడు (1860 లో చేసిన 45 వ చట్టం) మొద లైంది. ఇండియన్ పీనల్ కోడ్ జమ్ము కాశ్మీర్లో కూడా అమలు లో ఉంది. కానీ, ఈ రాష్ట్రంలో ఇండియన్ పీనల్ కోడ్ అనరు. రన్బీర్ పీనల్ కోడ్ (ఆర్.పి.సి) అని పిలుస్తారు. ఇండియన్ పీనల్ కోడ్ మూలాలు 1860 నాటి ఆంగ్లేయుల వలస పాలనలో (బ్రిటిష్ ఇండియా) ఉన్నాయి. 1860 నాటి బ్రిటిష్ ఇండియా చేసిన చట్టం ద్వారా ఇండియన్ పీనల్ కోడ్ అమలు లోకి వచ్చింది. మొట్టమొదటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి 1860 లో, మొదటి లా కమిషన్ అజమాయిషిలో జరిగింది. మొదటి లా కమిషన్ ఛైర్మన్ లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే, ఫస్ట్ బేరన్ మెకాలే పి.సి. (జ 1800 అక్టోబరు 25 మరణం 1859 డిసెంబరు 28)). (ఈయనే భారత దేశంలో ఆంగ్ల విద్యా బోధనకు పునాది వేసిన వాడు).



మొదటి ఇండియన్ పీనల్ కోడ్ 1862 సంవత్స రంలో, అమలు లోకి వచ్చింది. నాటి నుంచి ప్రపంచం లోను, భారతీయ సమాజాల లోను, విద్యారంగం, వైజ్ఞానికంగా, సముద్రాలలో, సముద్ర గర్భాలలో, రోదసీ లోను, ప్రయాణ వాహనాల లోను, న్యాయపరంగా, వైద్యరంగం లోను, ఉద్యోగ రంగం లోను, బాంక్ లావాదేవీలు (ఏ.టి.ఎమ్), సెల్ ఫోన్లు, సైబర్ నేరాలు, కంప్యూటర్ రంగాలలో జరిగిన సమస్తమైన మార్పు లను, మన భారతీయ శిక్షా స్మృతి అనేకమైన మార్పులు, చేర్పులకు గురి అవుతూ, నేటి రూపాన్ని పొందింది. గృహ హింస సెక్షన్ 498-ఎ ఒక ఉదాహరణ. మన భారతీయ శిక్షాస్మృతిలో 511 సెక్షన్లు ఉన్నాయి. వరకట్నం ఛట్టాలు మరో ఉదాహరణ. వరకట్న సమస్య, ఐరోపా, అమెరికా దేశాలలో లేదు కాబట్టి, వరకట్న చట్టాలు, శిక్షలు వారి శిక్షా స్మృతిలో లేవు. లార్డ్ మెకాలే, నాటి ఫ్రెంచి పీనల్ కోడ్, లివింగ్స్టోన్స్ కోడ్ ఆఫ్ లూసియానా అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసుకుని, మన ఇండియన్ పీనల్ కోడ్ 'చిత్తు ప్రతి' ని తయారు చేసాడు. భారతీయుల ప్రామాణిక గ్రంథాలైన మనుస్మృతిని, యాజ్ఞవల్క్య స్మృతిని, నాటి వైదిక పండితుల సలహా, సహాయం కూడా తీసుకున్నాడు. శిక్షల విషయంలో, ఆ నాటి పెద్దలు, పండితులు, రాజులు అభిప్రాయాలను కూడా లెక్కలోకి తీసుకున్నాడు. లార్డ్ మెకాలే మహా మేధావి అయినా, తన అభిప్రాయాల కంటే, నాటి భారత దేశ మత, సాంఘిక, సామాజిక వ్యవస్థలకు, ఆచార వ్యవహా రాలకు విలువ ఇచ్చి, వారి అభిప్రాయాలను గౌరవించి, తన మేధస్సుతో 'ఇండియన్ పీనల్ కోడ్' చిత్తుప్రతి తయారు చేశాడు. 1860 నాటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తు ప్రతి, మూల రూపం, నేటికీ చెక్కు చెదరలేదు. దీనిమీద కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ, ఈ నాటికీ, న్యాయ శాస్త్రంలో, దీనికి తిరుగు లేదు. పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత, ఇండియన్ పీనల్ కోడ్ ని యధా తథంగా పాకిస్తాన్ తన దేశంలో అమలు చేసింది. దాని పేరు పాకిస్తాన్ పీనల్ కోడ్ (పి.పి.సి). బంగ్లాదేశ్ కూడా బంగ్లాదేస్ పీనల్ కోడ్ పేరుతో అమలు చేసింది. (బ్రిటిష్ వలస దేశాలైన, మియన్మార్ (నాటి బర్మా), శ్రీలంక (నాటి సిలోన్, మలేసియా, సింగపూర్, బ్రూనీ దేశాలు కూడా మన ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా (మక్కికి, మక్కి) అమలు చేస్తున్నాయి. లార్డ్ మెకాలే తయారు చేసిన 'చిత్తుప్రతి' ని, నాటి ఛీఫ్ జస్టిస్ సర్ బార్నెస్ పీకాక్, కలకతా సుప్రీమ్ కోర్టు న్యాయాధిపతి (ఇతను నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కూడా) సునిశితంగా, సుదీర్ఘం గా, పరిశీలించి, పరీక్షించాడు. వారి పరిశీలన తర్వాత ఇండియన్ పీనల్ కోడ్ 1860 అక్టోబరు 6 నాడు చట్టసభ ఆమోదం పొందింది. దురదృష్ట వశాత్తు, ఇండియన్ పీనల్ కోడ్ సృష్టికర్త లార్డ్ మెకాలే తన కృషి, చట్టమై, అమలు జరగటం చూడలేదు. కారణం మెకాలే 1859 డిసెంబరు 28 న, తన 59వ ఏట, మరణిం చాడు. ఆయన అవివా హితుడు. ఇండియన్ పీనల్ కోడ్ 1837 లోనే నాటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ – కౌన్సిల్ కి నివేదించినా, 1860 సంవత్సరం వరకూ అది వెలుగు చూడలేదు. 1830కి ముందు, భారత దేశంలో, 'ది ఇంగ్లీష్ క్రిమినల్ లా', అనేక చట్ట సవరణలతో, నాటి ప్రెసిడెన్సీ టౌన్ లలో (బొంబాయి, కలకత్తా, మద్రాసు అమలు జరిగేది.

ఈ ఇండియన్ పీనల్ కోడ్ ప్రపంచమే కుగ్రామంగా మారినా, జీవితం వేగవంత మైనా, సమాజాలు మారు తున్నా, ప్రపంచమే మారి పోతున్నాకూడా, 162 సంవత్సరాల నుంచి చెక్కు చెదరకుండా, ఉన్నది అంటే, మెకాలే దూరదృష్టి. ఆయన మేధస్సు అనితర సాధ్యం. మరో పది దేశాలకు కూడా తన గ్రంథం ఆయా దేశాలకు వేదం, బైబిల్, ఖురాను అయ్యింది.

ఇండియన్ పీనల్ కోడ్ (భారతీయ శిక్షాస్మృతి), 1860, నేరాల పరంపరను సేకరించి , వాటికి పడే శిక్షలకు అనుగుణంగా నేరాల విభజన (వర్గీకరణ)ను చేసింది. నేర పరిశోధనను, ప్రాసిక్యూషన్ ను విభజించ మని (బ్రిటన్ లోని ని. పి. ఎస్. న్ వలె) దానివలన నేరాలు , శిక్షలు తొందరగా పరిష్కారం అవుతాయని పేర్కొంది.

న్యాయ శాస్త్రం లోని పదాల అర్థాల వివరణ, శిక్షలు గురించిన వివరణ, సాధారణమైన మినహా యింపులు, స్వీయ రక్షణ హక్కు నుంచి, అబెట్మెంట్, (నేరానికి సహకరించుట), నేరపూరితమైన కుట్ర , చట్టము అతిక్రమించు కుట్ర, దేశానికి వ్యతిరేకంగా (దేశ ద్రోహం) చేసే నేరాలు, పదాతి దళం (ఆర్మీ), నౌకాదళం (నేవీ), వాయు సేనా దళం (ఏర్ ఫోర్స్), ఈ మూడు దళాలకి సంబదించిన నేరాలు. (1917లో నేవీ (నౌకాదళం), ఏర్ ఫోర్స్ (వాయుసేనా దళం), సైన్య వ్యతిరేక నేరములు, ప్రజల శాంతి , భద్రతలకు భంగం కలిగించే, ప్రజా సేవకులైన ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన నేరాలు, ప్రభుత్వ ఉద్యోగులు చేసే నేరాలు, ఎన్నికలు వాటికి సంబంధించిన నేరములు, కోర్టు ధిక్కరణ నేరాలు (కంటెంప్ట్ ఆఫ్ లాఫుల్ అథారిటి ఆఫ్ పబ్లిక్ సర్వెంట్స్), తప్పుడు సాక్ష్యాలు, పబ్లిక్ జస్టిస్ కి వ్యతిరేకంగా చేసే నేరాలు, నాణెములు (ప్రభుత్వ ధనము), ప్రభుత్వము ముద్రించే స్టాంపులు, తూనికలు మరియు కొలతలు – సంబంధించిన నేరాలు, ప్రజల ఆరోగ్యము, భద్రత, సౌకర్యము, మర్యాద, నీతి కి సంబంధించిన నేరాలు, మతానికి సంబంధమైన నేరాలు, మానవ శరీరానికి హాని కలిగించే నేరాలు.

1.ప్రాణ హాని (హత్య తో కలిసి), కల్పబుల్, హోమిసైడ్,
2.గర్భస్రావం కలిగించటం, పుట్టబోయే (ఇంకా పుట్టని) బిడ్డలకు హాని చేయటం (గాయ పరచటం), ఎక్స్పోజర్ ఆఫ్ ఇన్ఫెంట్స్, కన్సీల్మెంట్ ఆఫ్ బర్త్ (పిల్లల పుట్టుకను వెల్లడించ కుండా దాచటం),
3.గాయపరచటం, 4.అనధి కారకంగా అడ్డుకోవటం, బంధించటం (నిర్బంధించటం)
5. నేరపూరితంగా దాడి చేయటం, గాయ పరచటం, 6.కిడ్నాపింగ్ (మనిషిని బలవంతంగా గాని, మోసపూరితంగా గాని ఎత్తుకు పోవటం), అబ్డక్షన్, బానిసత్వం , వెట్టి చాకిరి (బలవంతంగా, బల ప్రయోగం తో పని చేయించు కోవటం), 7.లైంగిక వేధింపులు (అత్యా చారం లేదా మానభంగం (రేప్) తో సహా) – సంబంధించిన నేరాలు, 8.అసహజమైన నేరాలు (సెక్షన్ 377), ఆస్తులకు సంబందిం చిన నేరాలు 1.దొంగతనం, 2.ఎక్కార్షన్, 3.రోబరీ , దోపిడీలు, 4.ఆస్తులకు సంబందించిన విషయాలను తారు మారు చేయటం (క్రిమినల్ మిస్ అప్రోప్రియేషన్ ఆఫ్ ప్రాపర్టీ), 5.నమ్మకం వమ్ము చేయటం (నమ్మించి మోసం చేయటం) (కిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్), 6.దొంగతనం చేసిన సొమ్మును, వస్తువులను (దొంగసొత్తు), కొనటం, స్వీకరించటం, 7.మోసం చేయటం, 8.తప్పుడు పనుల (తప్పుడు పత్రాల) ద్వారా ఆస్తులను అమ్మటం (ఫ్రాడ్యు లెంట్స్ డీడ్ అండ్ డిస్పోజిషన్ ఆఫ్ ప్రాపర్టీ), 9.అల్లర్లు, అల్లరి పనులు చేయటం, 10.హక్కు (అనుమతి) లేకుండా, ఇతరుల ఇళ్ళలోకి, భూములలోకి ప్రవేశించటం, ఆస్తి పత్రాలకు సంబంధించిన నేరాలు, ఆస్తుల (భూములు, ఇళ్ళు) హద్దులకు సంబంధించిన నేరాలు: 1.ఆస్తులు (భూములు, ఇళ్ళు), ఇతర హద్దులకు సంబంధించిన నేరాలు, 2. కరెన్సీ నోట్లు, బాంక్ నోట్లు – సంబంధించిన నేరాలు, 1958 లో చేర్చారు. క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ కంట్రాక్ట్స్ ఆఫ్ సర్వీస్, పెళ్ళి (వివాహం)కు సంబంధించిన నేరాలు. భర్త, భర్త తాలూకు బందువుల హింస (క్రూరత్వం). గృహ హింస చట్టాన్ని 1983 లో చేర్చారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

కాంక్రీట్ వనంలో జీవనాదం.. ఆరు దశాబ్దాల ప్రకృతి కావ్యం

హైదరాబాద్ నెహ్రూ జంతుప్రదర్శనశాల.. ప్రకృతి ప్రేమకు ప్రతీక
1963 అక్టోబర్ 6న ప్రారంభమైన నెహ్రూ జూలాజికల్ పార్క్

ప్రకృతి ఒడిలో ప్రతి ప్రాణీ ఒక పరమాద్భుతం; నిఖిల చరాచర సృష్టిలో మానవుని ఉనికి విశ్వ జీవన సౌరభంలో ఒక చిన్న పరిమళం మాత్రమే. సిమెంటు అరణ్యాలుగా మారిపోతున్న మహానగరాల నడుమ పచ్చని జీవనదారగా, ప్రకృతి--మానవ అనుబంధానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది భాగ్యనగరంలోని నెహ్రూ జూలాజికల్ పార్క్. నవ్యాంధ్ర ప్రగతి పథంలో వన్యప్రాణి సంరక్షణకు, జీవవైవిధ్య వికాసానికి శాశ్వత చిరునామాగా మారిన ఈ అపురూప హరిత క్షేత్రం 1963 అక్టోబర్ 6వ తేదీన లాంఛనంగా ప్రజాబాహుళ్యానికి అంకితమైంది. చారిత్రక బహదూర్‌పురా సమీపంలో, విశాలమైన మీర్ ఆలం చెరువును ఆనుకొని దాదాపు 380 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో విస్తరించిన ఈ జంతుప్రదర్శనశాల, భారతదేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పర్యావరణ దార్శనికతకు ప్రతీకగా ఆయన పేరిట రూపుదిద్దుకుంది. అసలే ప్రాచీన రాతికొండల సహజ సౌందర్యం, దానితోడై అలరారే జలాశయం కలగలిసి వన్యప్రాణులకు ఒక అద్భుతమైన సహజ ఆవాస భూమికను ప్రసాదించాయి.



హైదరాబాద్ నగరంలో జూలాజికల్ పార్క్ ఏర్పాటు వెనుక ఆసక్తికరమైన పూర్వాపరాలు దాగి ఉన్నాయి. నిజాం నవాబుల హయాంలో పాతబస్తీలోని పబ్లిక్ గార్డెన్స్ ప్రాంగణంలో అతి చిన్న జూ ఉండేది. ఇరుకైన గూళ్ళలో, ఇనుప కటకటాల మధ్య మూగజీవులు బందీలుగా జీవించడాన్ని గమనించిన నాటి పాలకులు, అటవీశాఖ నిపుణులు స్వాతంత్ర్యానంతరం విసూత్న ఆలోచన చేశారు. జంతువులను బంధించి ప్రదర్శించే సంకుచిత విధానానికి స్వస్తి పలికి, వాటి సహజ అటవీ పరిసరాలను కళ్ళకు కట్టేలా 'ఓపెన్ ఎన్‌క్లోజర్' పద్ధతిలో విస్తృత వన్యప్రాణి ఉద్యానవనాన్ని తీర్చిదిద్దాలని సంకల్పించారు. 1959లో నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ విభాగం ఆధ్వర్యంలో పనులు ప్రారంభమై, నాలుగు సంవత్సరాల నిరంతర శ్రమతో 1963లో ఇది సంపూర్ణ రూపాన్ని సంతరించుకుంది. జంతువులకు, మనుషులకు మధ్య ఇనుప కడ్డీలకు బదులుగా లోతైన కందకాలు తవ్వి సహజ అడ్డంకులను నిర్మించడంలో నెహ్రూ జూ అప్పట్లోనే దేశవ్యాప్తంగా నూతన సాంకేతిక ఒరవడిని సృష్టించింది.



ఈ జంతుప్రదర్శనశాల కేవలం విహార స్థలం మాత్రమే కాదు; జీవపరిణామ క్రమాన్ని, జంతుస్వభావాన్ని నిశితంగా బోధించే బహిరంగ విజ్ఞానపీఠం. ప్రస్తుతం ఇక్కడ దాదాపు 160కి పైగా జాతులకు చెందిన రెండు వేలకు పైగా వన్యప్రాణులు, పక్షులు, సరీసృపాలు స్వేచ్ఛా వాతావరణాన్ని అనుభవిస్తున్నాయి. భారత ఉపఖండంలోనే తొలిసారిగా 1974లో ప్రారంభమైన సఫారీ పార్క్ ఇక్కడి మణిహారం. సుమారు 30 హెక్టార్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సఫారీలో పర్యాటకులు రక్షిత వాహనాలలో పయనిస్తుండగా, గంభీరమైన బెంగాల్ పులులు, ఆసియాటిక్ సింహాలు, ఎలుగుబంట్లు, జింకల మందలు తమ సహజ ఆవాసాల్లో సంచరిస్తూ దర్శనమిస్తాయి. ఈ దృశ్యం సందర్శకులలో కలిగించే రోమాంచిత అనుభూతి వర్ణనాతీతం. జంతువులు పంజరాల్లో ఉండి మనుషులు బయట తిరిగే విధానాన్ని తారుమారు చేస్తూ, మనుషులే రక్షిత వాహనంలో ఉండి జంతువుల స్వేచ్ఛను తిలకించే వైభవం ఇక్కడ సాకారమైంది.

అంతరించిపోతున్న దుస్థితిలో ఉన్న జంతు జాతుల పరిరక్షణలో, కృత్రిమ సంతానోత్పత్తి కేంద్రాల నిర్వహణలో నెహ్రూ జూలాజికల్ పార్క్ నమోదు చేసిన విజయాలు అపూర్వం. భారతీయ ఖడ్గమృగాలు, ఆసియాటిక్ సింహాలు, తెల్ల పులులు, మౌస్ డీర్ (మూషిక జింకలు), గరుడ పక్షులు, మగ్గర్ మొసళ్ల సంతతిని శాస్త్రీయ పద్ధతుల్లో వృద్ధి చేయడంలో ఇక్కడి నిపుణులు విశేష ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా అంతరించిపోతున్న 'మౌస్ డీర్' పునరుత్పత్తి ప్రాజెక్టు విజయవంతమై, వాటిని అమ్రాబాద్, కవ్వాల్ అభయారణ్యాల్లోకి తిరిగి విడుదల చేసిన సంఘటన దేశ పర్యావరణ చరిత్రలోనే ఒక మైలురాయి. అంతేకాక, రాత్రివేళల్లో మాత్రమే సంచరించే నిశాచర జీవుల కోసం 1980వ దశకంలో దేశంలోనే మొట్టమొదటి సారిగా నిర్మించిన 'నాక్టర్నల్ నిమల్ హౌస్' జంతుశాస్త్ర పరిశోధకులను ఎంతగానో ఆకర్షించింది. పగటిపూట రాత్రి వాతావరణాన్ని, రాత్రివేళల్లో వెలుగును సృష్టించి గుడ్లగూబలు, పునుగు పిల్లులు, గబ్బిలాలు వంటి జీవుల అంతరంగ ప్రవర్తనను వీక్షించే సౌలభ్యాన్ని ఇది అందించింది.

విశాలమైన మీర్ ఆలం చెరువు ఒడ్డున ఉన్న చెట్లు ప్రతి శీతాకాలంలో సుదూర దేశాల నుంచి వలస వచ్చే విదేశీ విహంగాలకు విడిదిగా మారుతాయి. పెలికాన్లు, పెయింటెడ్ స్టార్క్స్, హెరాన్లు వంటి లెక్కలేనన్ని జలపక్షులు ఇక్కడి చెట్లకొమ్మలపై గూళ్ళు కట్టుకొని ప్రకృతి సంగీతాన్ని వినిపిస్తుంటాయి. ఈ ఆవరణలోని ప్రశాంత హరితవనాలు నగర కాలుష్యాన్ని హరించి పరిశుద్ధ ప్రాణవాయువును అందించే గొప్ప లంగ్ స్పేస్‌గా పనిచేస్తున్నాయి. చిన్నారులను ఆకట్టుకునే టాయ్ ట్రైన్ ప్రయాణం, డైనోసార్ల నమూనాలతో కూడిన జురాసిక్ పార్క్, ఆక్వేరియం, సీతాకోకచిలుకల పార్క్, నేచురల్ హిస్టరీ మ్యూజియం వంటి విభాగాలు విద్యార్థులకు వినోదంతో కూడిన విజ్ఞానాన్ని సమకూరుస్తున్నాయి. పాఠ్యపుస్తకాల్లో చిత్రాల రూపంలో చూసే వన్యజీవులను రక్తమాంసాలతో, సహజ చేష్టలతో ప్రత్యక్షంగా దర్శించినప్పుడు చిన్నారుల లేత మనస్సుల్లో జీవకారుణ్య భావన దృఢంగా నాటుకుంటుంది.

పర్యావరణ సమతుల్యతలో సమస్త జీవకోటి ప్రాముఖ్యతను గుర్తించడమే నిజమైన సభ్యతా వికాసం. భూమి కేవలం మానవజాతి భోగభాగ్యాల కోసం నిర్మించబడింది కాదు; గడ్డిపోచ మొదలుకొని గజరాజు వరకు ప్రతి ప్రాణికీ ఇక్కడ సమాన జీవన హక్కు ఉంది. ఆహారపు గొలుసులో ఒక చిన్న కొండీ తెగిపోయినా యావత్ పర్యావరణ చక్రం కుప్పకూలిపోతుందన్న శాస్త్రీయ సత్యాన్ని ఈ జంతుప్రదర్శనశాల అనునిత్యం గుర్తుచేస్తుంది. దశాబ్దాలుగా కోట్లాదిమంది సందర్శకులకు సేవలందిస్తూ, అరవై ఏళ్లకు పైబడిన తన ప్రస్థానంలో ఎన్నో తరాల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసిన ఈ జూ పార్క్ సంరక్షణ మనందరి బాధ్యత. ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని కాపాడుతూ, మూగజీవులను వేధించకుండా, పరిశుభ్రతను పాటిస్తూ పర్యావరణ స్పృహతో మెలగడమే మనం ప్రకృతికిచ్చే నిజమైన గౌరవం. ఆకుపచ్చని ఆశల సమ్మేళనంగా, సహజీవన సౌందర్య ప్రతీకగా విరాజిల్లుతున్న హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్ తరతరాలకూ ప్రకృతి పరిమళాలను పంచుతూ చిరంజీవిగా వర్ధిల్లుతోంది.



రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...
9440595494

అంగన్వాడీల్లో 'సేవా సంకల్పం



రామగుండం, అక్టోబర్ 05 (సింగిడి): తల్లీబిడ్డల ఆరోగ్యం, సంక్షేమానికిజూ అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రామగుండం పరిధిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కొనసాగుతున్న సేవలో భాగంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో పలు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు సంప్రదాయబద్ధంగా సీమంత వేడుకలు నిర్వహించి, పండ్లు, పౌష్టికాహారాన్ని అందజేశారు. గర్భిణీలతో ఆత్మీయంగా ముచ్చటించిన కందుల సంధ్యారాణి వారి ఆరోగ్య పరిస్థితులు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని ఆమె సూచించారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలను సాధిస్తాడని పేర్కొన్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాల కృషిని గుర్తిస్తూ వారికి శాలువాలతో ఘనంగా సత్కారం చేశారు. అంగన్వాడీ సిబ్బందికేవలం కేంద్రాల నిర్వహణకే పరిమితం కాకుండా మహిళలు, చిన్నారులకు ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని సంధ్యారాణి అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

మహిళా.. శిశు సంక్షేమానికి పెద్దపీట

'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని కందుల సంధ్యారాణి తెలిపారు. మహిళలు, చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, జక్కుల పద్మ, పరకాల మురళి, పరకాల శ్రీలత, లగిశెట్టి సబిత, కందుల స్వరూప, జక్కుల బాలు, సిలారపు కళ్యాణ్, బరుపటి నారాయణ, ఎరుకొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



తల్లీబిడ్డలకు భరోసా!
గర్భిణీలకు ఘనంగా సీమంతం,, అంగన్వాడీ సిబ్బందికి ఆత్మీయ సత్కారం
బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో

అంగన్వాడీ కార్యకర్తలకు ఘన సన్మానం
పండ్లు,ఆటవస్తువుల పంపిణీ



మానకొండూర్,అక్టోబర్5(సింగిడి): మండల పరిధిలోని రంగపేట గ్రామంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 'అంగన్ మిలాన్' కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. బూత్ అధ్యక్షుడు కట్కూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో సమాజానికి అంగన్వాడీ కార్యకర్త కొత్త మంజుల అందిస్తున్న అమూల్యమైన సేవలను కొనియాడుతూ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారుల భవిష్యత్తుకు, ఆరోగ్యానికి అంగన్వాడీ కేంద్రాలు తొలి పాఠశాలలుగా నిలుస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. అనంతరం కేంద్రంలోని చిన్న పిల్లలకు ఆట వస్తువులను, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక విలువలతో కూడిన పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎదులాపురం అశ్వన్ తేజ, సీనియర్ నాయకులు వంగల ఆంజనేయులు, తాడూరి కిరణ్ రెడ్డి, అమ్ముల అనిల్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

రంగపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా
గుడాల మహేందర్ గౌడ్ నియామకం



మానకొండూర్, అక్టోబర్5(సింగిడి): రంగపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గుడాల మహేందర్ గౌడ్ నియమితులయ్యారు. మండల కేంద్రంలో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ మహేందర్‌గౌడ్‌కు నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడాల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు తన నియామకానికి పూర్తి స్థాయిలో సహకరించినందుకు పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధ్యావ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అనుబంధ సంఘాల ప్రతినిధులకు, రంగపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా నడుస్తూ, రంగపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎదిగేందుకు అందరినీ కలుపుకొని శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుడాల శ్రీనివాస్ గౌడ్, రామిడి తిరుమల్ రెడ్డి,మండల భక్కా రెడ్డి,రెవెల్లి రాజలింగం,గోపు శ్రీనివాసరెడ్డి,నాగుల కొమురయ్య యాదవ్, వావిలాల శ్రీనివాస్ రెడ్డి,కొత్త సత్యనారాయణరెడ్డి,మర్రి శ్రీనివాస్ యాదవ్,నాగుల సంపత్ రాపల్లి భూమయ్య మారం మల్లయ్య, అగ్గిఆంజనేయులు,కొమ్ము చంద్రయ్య,దాడి కొమరయ్య, నగునూరు శ్రీనివాస్,మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పేదలకు కేటాయించాలి
అర్హులైన నిరుపేదలకు సొంత గూడు కల్పించాలి
కలెక్టర్‌కు జనసేన వీర మహిళల వినతి



కరీంనగర్, అక్టోబర్5(సింగిడి): బద్దిపల్లి, వెలిచాల గ్రామాల్లో నిర్మించి ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని కోరుతూ జనసేన వీర మహిళల నాయకురాళ్లు రాగుల శిరీష, గుండ శకుంతల, కందకట్ల స్వరూప జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు గ్రామాల్లో సుమారు 2,500 ఇళ్లు నిర్మించినప్పటికీ ప్రస్తుతం వినియోగంలో లేక నిరుపయోగంగా ఉన్నాయని తెలిపారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఇళ్లు ఖాళీగా ఉండగా, మరోవైపు అనేక మంది పేదలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఈ ఇళ్లను కేటాయించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఇళ్లను త్వరగా వినియోగంలోకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వ పథకం లక్ష్యం నెరవేరడంతో పాటు పేదలకు భరోసా కలుగుతుందని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఇళ్ల పరిస్థితిని పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి తక్షణమే కేటాయింపు ప్రక్రియ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నిర్వహణ లేక ఇళ్లు దెబ్బతిని ప్రజాధనం వృథా కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

కరీంనగర్ రెడ్‌క్రాస్‌కు
నూతన కార్యవర్గం
చైర్మన్‌గా సంగెం లక్ష్మణరావు
మానవతా సేవల విస్తరణకు ప్రాధాన్యం



కరీంనగర్, అక్టోబర్5(సింగిడి): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నికల ద్వారా ఎంపికైంది. డిప్యూటీ సహకార అధికారి సమక్షంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన పాలక మండలిని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా సంగెం లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడిగా రాధాకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కుందారపు మహేశ్వర్, కోశాధికారిగా గోనె శ్రీనివాస్, ప్రధాన సలహా కమిటీ చైర్మన్‌గా పెండ్యాల కేశవరెడ్డి ఎన్నికయ్యారు. సభ్యులుగా రాగి శ్రీనివాస్, రాజిరెడ్డి, కాన్పర్తి మనోహర్‌రావు, యువజన సమన్వయకర్తగా మొగలోజు రాకేష్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో రెడ్‌క్రాస్ మానవతా సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. రక్తదానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య సేవలు, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సేవలు చేరేలా సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను టీఎన్‌జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర అరవింద్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు సర్దార్ హర్మీందర్‌సింగ్, పట్టణ సంఘం అధ్యక్షుడు మారుపాక రాజేష్‌భరద్వాజ్‌తో పాటు పలువురు నాయకులు, రెడ్‌క్రాస్ సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు.

చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యం..
ఆకెనపల్లిలో పోషకాహార భరోసా!
అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరీక్షలు..
కోడిగుడ్లు, బాలమృతం పంపిణీ



అంతర్గాం, అక్టోబర్ 05 (సింగిడి): చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు వారి సంపూర్ణ ఆరోగ్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను మరింత విస్తృతంగా తీసుకెళ్లే దిశగా ఆకెనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ సున్నం విజయ ఆధ్వర్యంలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. కేంద్రానికి హాజరైన పిల్లల ఎత్తు, బరువులను కొలిచి, వారి శారీరక ఎదుగుదలను నమోదు చేశారు. పిల్లల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా పోషకాహార లోపాలను తొలిదశలోనే గుర్తించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల తల్లులకు కోడిగుడ్లు, బాలమృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. పిల్లలకు అవసరమైన పోషకాలు అందేలా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. చిన్నారుల శారీరక ఎదుగుదలతో పాటు మానసిక వికాసానికి కూడా సమతుల్యమైన పోషకాహారం ఎంతో కీలకమని అంగన్‌వాడీ టీచర్ సున్నం విజయ పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా శంకరమ్మ, చిన్నారుల తల్లులు, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలబాలికలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సేవామూర్తులకు బిజెపి ఘన సన్మానం
ప్రజారోగ్య పరిరక్షణలో వారి సేవలు అభినందనీయం
బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు



జమ్మికుంట, అక్టోబర్ 5 (సింగిడి): ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ జాతీయ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జమ్మికుంట పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని 3వ వార్డు రామన్నపల్లె అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు అంగన్వాడీ టీచర్ ఎడ్ల రజిత, ఆశా కార్యకర్త మేడిపల్లి వనితలను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షుడు కొలకాని రాజు, 3వ వార్డు కౌన్సిలర్ కొలకాని రాజకుమారి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. జాతీయ పార్టీ పిలుపు మేరకు జమ్మికుంటలో రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను సన్మానించడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి మహిళలు, చిన్నారుల ఆరోగ్యంపై అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని నాయకులు కొనియాడారు. పౌష్టికాహారం, ఆరోగ్యం, టీకాలు, శారీరక--మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ వారు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, రాసమల్ల కుమార్, బోనగిరి ప్రణీత్, మేడిపల్లి కుమార్, పూరెల్ల ప్రభాకర్‌తో పాటు గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులు శోచనీయం
న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి
బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్



కరీంనగర్, అక్టోబర్ 5(సింగిడి): న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపైనే దాడులు జరగడం అత్యంత శోచనీయమని కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో న్యాయవాది బోదాసు రమేష్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, న్యాయవాదుల సంరక్షణ చట్టం అమల్లో ఉన్నప్పటికీ దాడులు జరగడం ఆందోళనకరమన్నారు. న్యాయం కోసం పనిచేసే న్యాయవాదుల భద్రతకే ముప్పు ఏర్పడితే సామాన్య ప్రజలకు న్యాయం ఎలా అందుతుందని ప్రశ్నించారు. దాడుల సంస్కృతి కొనసాగితే ప్రతిభావంతులు న్యాయవాద వృత్తిలోకి రావడానికి వెనుకాడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాది రమేష్‌పై దాడికి పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆయనపై నమోదైన ప్రతివాద కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని న్యాయవాదులు కోరారు. నిరసనలో బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సుంకె దేవకిషన్, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి బెజ్జంకి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు చెల్లోజు భూమాచారి, ఏ. రాములు, చౌడమల్ల వీరస్వామి, బి. శంకర్, మహేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బినవేన ఐలయ్య మృతికి ఘన నివాళి
పార్థివదేహానికి నివాళులర్పించిన పింగిలి రమేష్



జమ్మికుంట, అక్టోబర్ 5 (సింగిడి): ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బినవేన మహిపాల్ యాదవ్ తండ్రి బినవేన ఐలయ్య ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి సిరిసేడు గ్రామానికి చేరుకుని ఐలయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిపాల్ యాదవ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఐలయ్య అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు సర్పంచ్ రేణికుంట్ల శ్యామల--కుమార్, జవ్వాజి కుమారస్వామి, జవ్వాజి చిరంజీవి, జోడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు
ఉల్లంఘిస్తే కఠినచర్యలు!

- హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి.. రాంగ్‌రూట్, ట్రిపుల్ రైడింగ్‌కు చెక్
- మద్యం మత్తులో డ్రైవింగ్, మైనర్లకు వాహనాలిస్తే కేసులు తప్పవు
- ట్రాఫిక్ సీఐ బి.రాజేశ్వరరావు



గోదావరిఖని, అక్టోబర్ 05:(సింగిడి): రామగుండం కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ట్రాఫిక్ సీఐ బి.రాజేశ్వరరావు వాహనదారులకు పలు కీలక సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కార్లు తదితర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సీఐ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

రాంగ్‌రూట్, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలి

వాహనదారులు రాంగ్‌రూట్‌లో ప్రయాణించకుండా నిర్దేశించిన మార్గాల్లోనే వెళ్లాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఉల్లంఘించడం, ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో వాహనాలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయరాదని సీఐ స్పష్టం చేశారు. రోడ్డుపై వాహనాల పార్కింగ్ కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలకు అవకాశం పెరుగుతుందని తెలిపారు. ప్రజలు సహకరించి నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాలను వినియోగించాలని కోరారు.

మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే చర్యలు

మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని సీఐ రాజేశ్వరరావు పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనం నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు

మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులు, వాహన యజమానులకు సీఐ సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనం ఇచ్చిన యజమానిపై కూడా చట్టపరమైన చర్యలు, కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు తన వాహనానికి సంబంధించిన అవసరమైన పత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు. వాహనం నడిపే ముందు పత్రాలన్నీ చెల్లుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ చి. శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామని సీఐ బి. రాజేశ్వరరావు తెలిపారు. ఈ పాత్రికేయ సమావేశంలో ఎస్సై ఎన్. రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా విజయదేవి

పార్టీ బలోపేతంతో పాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలి

డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు



కరీంనగర్, అక్టోబర్5(సింగిడి): భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నూతనంగా నియమితులైన గుగులోతు విజయదేవిని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సునీల్‌రావు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఎస్టీ మోర్చాను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ నాయకత్వంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. తనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన విజయదేవి, తనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన యాదగిరి సునీల్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు..

బాధితులకు తక్షణ న్యాయం అందించాలి!

ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలి..

చట్ట పరిధిలో సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

అధికారులకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టమైన ఆదేశాలు



రామగుండం, అక్టోబర్ 05: (సింగిడి): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ యంత్రాంగం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించే ప్రతి బాధితుడి ఫిర్యాదును సానుకూలంగా స్వీకరించి, చట్టపరమైన పరిధిలో వేగంగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఒక్కొక్కరి సమస్యను స్వయంగా అడిగి తెలుసుకుని, సంబంధిత అంశాలపై అధికారులతో చర్చించారు.

ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక దృష్టి

బాధితులు అందజేసిన అర్జీలను కేవలం స్వీకరించడంతో సరిపెట్టకుండా, వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సీపీ సూచించారు. చట్టపరంగా పరిష్కరించగల సమస్యలకు ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

అధికారుల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ

ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీపీ స్పష్టం చేశారు. ప్రతి కేసులో పురోగతిని పరిశీలిస్తూ, బాధితులకు అందుతున్న పోలీస్ సేవల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.

ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్

ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అంబర్ కిషోర్ ఝా సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని, చట్ట పరిధిలో న్యాయం చేసేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

50 ఏళ్లుగా పోరాటం..

భూముల రిజిస్ట్రేషన్‌కు మోక్షమెప్పుడు?

ప్రభుత్వ నిర్ణయం ప్రకటించినా అమలుకు నోచుకోని ఆదేశాలు

ప్రజావాణిలో బాధితుల ఆవేదన



కరీంనగర్, అక్టోబర్5(సింగిడి): పట్టా భూముల రిజిస్ట్రేషన్ కోసం 50 ఏళ్లుగా పోరాడుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని విద్యానగర్, రేకుర్తి తది తర ప్రాంతాలకు చెందిన బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమ స్యను మరోసారి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సర్వే నంబర్ల పరిధిలోని భూములపై ఉన్న ఆంక్షలను తొలగించినట్లు ప్రభుత్వం ప్రకటించినా, ఆ నిర్ణయం అమల్లోకి రాకపోవడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని బాధితులు తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌కు వచ్చి అధికారులను కలుస్తున్నామని, తమ వివరాలను ఉన్నతాధికారులకు పంపినట్లు చెబుతున్నా ఇప్పటివరకు స్పష్టమైన పరిష్కారం లభించలేదన్నారు. తమ సమస్యను మంత్రులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కోసం ఎదురుచూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయాన్ని అమలు చేసి తమ భూములకు రిజిస్ట్రేషన్ కల్పించాలని బాధితులు కోరారు.

ప్రమాదం జరగకముందే అప్రమత్తం కావాలి!

- రోడ్డు భద్రతపై డీసీపీ రామ్‌రెడ్డి కీలక ఆదేశాలు..
- బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక నిఘా
- రాంగ్ రూట్, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌పై కఠినచర్యలు
- స్కూల్ వాహనాలపై విస్తృత తనిఖీలు



గోదావరిఖని, అక్టోబర్ 05 (సింగిడి): రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత కారణాలు వెతకడం కంటే.. ప్రమాదం జరగడానికి ముందే కారణాలను గుర్తించి అడ్డుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణ భద్రత విషయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ రహదారులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలపై దృష్టి

గోదావరిఖని 1, 2 టౌన్‌లు, రామగుండం సర్కిల్, పెద్దపల్లి పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని డీసీపీ ఆదేశించారు. బ్లాక్ స్పాట్లు, ప్రమాదకర మలుపులు, రద్దీ కూడళ్లు, దృశ్యమానత తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటి వివరాలను సేకరించాలని సూచించారు.

రహదారి పరిస్థితులకు అనుగుణంగా చర్యలు

ప్రమాదకర ప్రాంతాల్లో సంబంధిత శాఖల సహకారంతో రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనదారులు వేగాన్ని తగ్గించేలా, ప్రమాద ప్రాంతాలను ముందుగానే గుర్తించేలా అవసరమైన సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా పెట్టాలని డీసీపీ సూచించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

స్కూల్ వాహనాలపై ప్రత్యేక చెకింగ్

పాఠశాలలకు విద్యార్థులను తరలించే ఆటోలు, వ్యాన్లు, బస్సులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని సూచించారు. వాహన సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

రోడ్లపై పార్కింగ్‌కు కళ్లెం

ప్రధాన రహదారులపై భారీ వాహనాలను అక్రమంగా నిలిపివేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రద్దీ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షిస్తూ ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ మాత్రమే కాకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని డీసీపీ పేర్కొన్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన మౌలిక భద్రతా ఏర్పాట్లు త్వరగా జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ రోడ్డు భద్రతా చర్యలను నిరంతరం కొనసాగించాలని, ప్రమాదాల నివారణలో క్షేత్రస్థాయి అధికారులు చురుకైన పాత్ర పోషించాలని డీసీపీ బి. రామ్ రెడ్డి ఆదేశించారు. సమావేశంలో రామగుండం సీఐ కృష్ణ కుమార్, గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, గోదావరిఖని 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజలకు--ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టుల సేవలు

వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు శ్రీలత

కేసీ గుప్తా జయంతి వేడుకల్లో భాగంగా వైశ్య జర్నలిస్టులకు సత్కారం



జమ్మికుంట, అక్టోబర్ 5 (సింగిడి): వాసవి క్లబ్‌ల వ్యవస్థాపకుడు కేసీ గుప్తా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వైశ్య జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. వాసవి వనిత క్లబ్ వారోత్సవాల్లో భాగంగా సమాజానికి నిస్వార్థ సేవలందిస్తున్న ఆర్యవైశ్య జర్నలిస్టులను ప్రతి సంవత్సరం సత్కరించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అయిత శ్రీలత, ప్రధాన కార్యదర్శి చొక్కారపు జ్యోతి, కోశాధికారి మద్ది సురేఖ ఆధ్వర్యంలో పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలందిస్తున్న లిఅయిత రాధాకృష్ణ (నినాదం), కండెం వంశీ (ప్రజా తీర్పు), తంగళ్లపల్లి శ్యామ్ కిషోర్ (సామాజిక తెలంగాణ)లిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో చోటుచేసుకుంటున్న అవినీతి, అక్రమాలు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తూ తమ కలంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలను గుర్తించి సన్మానించినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి

నాలుగు ట్రాక్టర్లు స్వాధీనం సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు

రూరల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్‌రెడ్డి



కరీంనగర్, అక్టోబర్5(సింగిడి): ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ ఎ. లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి నిర్వహించిన గస్తీలో సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి వాగు నుంచి కరీంనగర్ వైపు ఇసుకను తరలిస్తున్న వాహనాలను గుర్తించారు. ముగ్దుంపూర్ వద్ద ఒకటి, దుర్శేడు వద్ద రెండు, లారీ సంఘం సమీపంలో మరో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్లకు సంబంధించిన యజమానులు, డ్రైవర్లు గొబ్బల విశ్వనాథరెడ్డి, గొబ్బల విలాసరెడ్డి, దాసరి సంపత్, వీర్ల సంపత్, సప్పట్ల సంపత్, పున్న గంగరాజు, దాసరి శ్రీనివాస్ తదితరులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను పంచనామా నిర్వహించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. అవసరమైతే రౌడీషీట్ తెరుస్తామని, అక్రమ ఇసుక రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

కరీంనగర్‌లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

బ్యూటీ పార్లర్ల నూతన ధరల పట్టిక ఆవిష్కరణ

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్, అక్టోబర్5(సింగిడి): బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ముఖరంపుర బహుళ ప్రయోజన మైదానంలో జిల్లా, నగర బ్యూటీ పార్లర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముందస్తు, బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గంగుల కమలాకర్ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు బతుకమ్మ పాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా బ్యూటీ పార్లర్ల సంఘం రూపొందించిన నూతన ధరల పట్టికను ఆయన ఆవిష్కరించారు. అన్ని పార్లర్లు ఒకే విధమైన ధరలను పాటించాలని నిర్ణయించుకోవడం అభినందనీయమన్నారు. దీనివల్ల వినియోగదారులకు న్యాయం జరగడంతో పాటు పార్లర్ నిర్వాహకులకు కూడా నష్టం లేకుండా వ్యాపారం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఐక్యతతో ముందుకు సాగడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, బ్యూటీ పార్లర్ సంఘం ప్రతినిధులు, పార్లర్ యజమానులు, నగర మహిళలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు 39 అనుమతి పత్రాలు

అర్హులైన పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, అక్టోబర్5(సింగిడి): నగరపాలక సంస్థ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడతగా 39 ఇళ్లకు అనుమతి పత్రాలు జారీ చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ వివిధ డివిజన్లకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సంబంధిత కార్పొరేటర్లతో కలిసి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం గృహ నిర్మాణ పథకాలను అమలు చేస్తోందన్నారు. అనుమతి పత్రాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరగా ప్రారంభించుకోవాలని సూచించారు.పత్రాలు అందుకున్న లబ్ధిదారులు మేయర్, కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గంట శ్రీనివాస్, మాసం గణేష్, సోమిడి వేణు, యూసూబ్, దేవసాని సరస్వతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మార రాజు

మానకొండూర్, అక్టోబర్5(సింగిడి): లలితపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మార్క రాజు నియమితులయ్యారు. మండల కేంద్రంలో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ మార్క రాజు కు నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన గ్రామ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ముఖ్యంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధ్యావ శ్రీనివాస్ రెడ్డి, లలితపూర్ ఉప సర్పంచ్ మర్రి కుమారస్వామి యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అనుబంధ సంఘాల ప్రతినిధులకు, లలితపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా నడుస్తూ, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎదిగేందుకు అందరినీ కలుపుకొని శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్‌కార్డులు ఇవ్వాలి

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 5(సింగిడి): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలను ప్రబుత్వం దృష్టికి తీసుకుపోవడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు నేడు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని టీయుడబ్ల్యుజె హెచ్-143జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్యయాదవ్ అన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జర్నలిస్టుల హెల్త్ కార్డులను ప్రస్తుత ప్రభుత్వం వచ్చి మూడేళ్ళు గడుస్తున్నా హెల్త్ కార్డులను కొనసాగించే పరిస్థితి లేక పోవడంతో అనారోగ్యానికి గురైన జర్నలిస్టులు ఆర్థికంగా దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులను పునరుద్దరించి క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీయుడబ్ల్యుజె హెచ్ 143 ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వాణిజ్యభవన్ సెంటర్లో లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులు వేసే ఉద్యమాన్ని చేపట్టి మాట్లాడారు. తక్షణమే పాలక ప్రబుత్వం జర్నలిస్టుల క్యాష్ లెస్ హెల్త్ కార్డులను పునరుద్దరించి నూతనంగా జర్నలిస్టులుగా వచ్చిన వారందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకురాష్ట్ర వ్యాప్తంగా టీయూడబ్ల్యుజె హెచ్ 143 నాయకులు అల్లం నారాయణ



ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళు తామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రబుత్వాలను నిలబెట్టడంలో ప్రధాన భూమిక పోషించే జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన జర్నలిస్టుల హెల్త్ కార్డుల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రబుత్వం స్పందించి క్యాష్ లెస్ హెల్త్ కార్డులను పునురుద్దరించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో దశల వారీగా ఉద్యమాలను ఉదృతం చేసి ప్రభుత్వాలను, ప్రబుత్వ కార్యాకలాపాలను స్తంబింపజేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ఉన్న అక్రిడేషన్లు తగ్గించి కేబుల్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని 239 జీవో ప్రకారం చేసి అందరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేసి ప్రబుత్వం జర్నలిస్టుల పక్షపాతిగా ఉండాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో మీడియా అకాడమీ ప్రతినిధులు చొరవ చూపాలని లేని పక్షంలో యూనియన్లకు అతీతంగా టీయుడబ్ల్యుజె హెచ్143 ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేసి ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యుజె హెచ్ 143 ప్రతినిధులు గుండా శ్రీనివాసగుప్తా, పెద్దింటి శ్యాంసుందర్ రెడ్డి, చల్లా చంద్రశేఖర్, పాలవరపు శ్రీనివాస్, గునగంటి సురేష్, అమరగాని నాగేందర్, రాపర్తి మహేష్, దేవరగట్ల సతీష్, చౌగాని నరేందర్, గుగులోతు వీరన్న, ఉట్మూరి రవిందర్, బంధు వీరయ్య, మడూరి బ్రహ్మచారి, బచ్చు పురుషోత్తం, జహంగీర్, బొజ్జ ఎడ్వర్డ్, వల్దాస్ ప్రవీణ్, నిదుర శ్రవణ్, శరత్, యాకయ్య, రామాచారి, దుర్గం బాలు, పిన్నెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు శ్రీకారం

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 5 (సింగిడి): మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా వనపర్తి తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల నమోదు అధికారి వెంకటేష్ కు మాజీ కౌన్సిలర్లు ఉంగ్లం తిరుమల్, ఉంగ్లం అలేఖ్య, బీఆర్ఎస్ 33వ వార్డు యువజన నాయకుడు సింగనమోని రాజు లు సోమవారం ఓటరు నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత కలిగిన పట్టణంలోని పట్టభద్రులు తప్పనిసరిగా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. అర్హులైన పట్టభద్రులు ఆలస్యం చేయకుండా త్వరగా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రుల ఓటు హక్కుకీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు



తమ ఓటు హక్కును నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని వారు సూచించారు.



చెరకు రసం తాగుతున్నారా?

అయితే ఈ విషయాలు ఖచ్చితంగా తెలుసుకోవాల్సిందే!



వర్షాకాలంలో దాహం తీర్చుకోవడానికి చల్లని చెరకు రసం తాగడం చాలామందికి ఇష్టం. చెరకు రసంలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. అయితే, వర్షాకాలంలో రోడ్డుపక్కన అమ్మే చెరకు రసం తాగడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ సీజన్లలో ఈగలు, బ్యాక్టీరియా, ఈగలతో కూడిన పరిశుభ్రత లేని వాతావరణం వల్ల కలరా, టైఫాయిడ్, విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాపిస్తాయి.

ఇన్ఫెక్షన్ల ప్రమాదం:
వర్షాకాలంలో వాతావరణం బ్యాక్టీరియా, వైరస్‌లు వ్యాప్తి చెందడానికి అనుకూలంగా ఉంటుంది. ఈ సమయంలో వీధుల పక్కన ఈగలు ముసిరిన లేదా పరిశుభ్రత లేని ప్రదేశాల్లో తయారుచేసే చెరకు రసం తాగడం వల్ల కలరా, టైఫాయిడ్, కామెర్లు, డయేరియా వంటి తీవ్రమైన జీర్ణకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

ఐస్ వాడకం వల్ల ప్రమాదం:
చెరకు రసంలో కలిపే ఐస్ పరిశుభ్రమైన నీటితో తయారు చేయకపోతే, అందులోని బ్యాక్టీరియా వల్ల గొంతు నొప్పులు, జలుబు, ఇన్ఫెక్షన్లు వస్తాయి. చెరకు రసం తీసే యంత్రాలు, ఉపయోగించే గ్లాసులు సరిగ్గా కడగకపోతే, వాటిపై పేరుకుపోయే మురికి వల్ల వర్షాకాలంలో రోగనిరోధక శక్తి తగ్గి త్వరగా జబ్బుల పడతారు.



ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి?

వర్షాకాలంలో రోడ్డు పక్కన కాకుండా, అత్యంత పరిశుభ్రంగా ఉండే ప్రదేశాల్లో ఫ్రెష్‌గా తీసిన చెరకు రసాన్ని మాత్రమే ఎంచుకోవాలి. చెరకు రసంలో ఐస్ వేయకుండా తాగడం చాలా మంచిది. చెరకు రసం తీసిన కొన్ని నిమిషాల్లోనే తాగేయాలి. ఎక్కువసేపు నిల్వ ఉంచితే అది ఆక్సీకరణం చెంది విషపూరితంగా మారే ప్రమాదం ఉంది.

మధుమేహం ఉన్నవారు లేదా జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారు ఈ సీజన్‌లో చెరకు రసానికి దూరంగా ఉండటం లేదా వైద్యుల సలహాతో మితంగా తీసుకోవడం శ్రేయస్కరం. వర్షాకాలంలో చెరకు రసం పోషకాలను ఇచ్చే మంచి పానీయమే అయినప్పటికీ, దానిని తయారుచేసే విధానం, పరిశుభ్రతపైనే మీ ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. పరిశుభ్రమైన రసాన్ని మాత్రమే తాగుతూ ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండండి.



ఇది కప్పు తిన్నా చాలు.. దెబ్బకు షుగర్ పరార్..

ఓట్స్ ను తక్కువగా చూడకండి. మన ఆరోగ్యానికి ఎంత మంచివో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు..దీనిలో బీటా-గ్లూకాన్ అనే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది మీరు బ్రేక్ ఫాస్ట్ గా కూడా తీసుకోవచ్చు. ఇంకా ఈ ఫుడ్ నెమ్మదిగా జీర్ణం చేసి రక్తంలో షుగర్ పెరగకుండా ఇది సహాయపడుతుంది. ఎలా తీసుకోవాలో ఇక్కడ చూద్దాం.. మీరు రోజులో ఒక కప్పు తిన్నా చాలు.. 3శరీరంలో కొత్త మార్పులు వస్తాయి. అయితే, ఉదయం లేదా సాయంత్రం తీసుకున్నా సరిపోతోంది. రోజులో రెండు కప్పుల మించి వీటిని తీసుకోకండి. మీరు ఎంత తినాలకుంటే అంత వరకే దీనిని తినండి. ఇతర అనారోగ్య సమస్యలు ఉంటే దీనిని మితంగానే దీనిని తీసుకోవాలి. షుగర్ ఉన్నవాళ్లు ఎలా తీసుకోవాలి: ఒక గ్లాస్ పాలు తీసుకుని దానిలో వీటిని ఉడికించి తీసుకోవాలి. ఆ తరువాత దీనిలో పంచదార వేయొద్దు. వాటికీ బదులు దాల్చినచెక్క పొడి, డ్రైఫ్రూట్స్, ఇంకా వేరే గింజలు వేసి మంచిగా మిక్స్ అయ్యేలా దీనిని కలుపుకోవాలి. ఒకసారి టేస్ట్ చేస్తే ఎంతో రుచిగా ఉంటుంది. ఈ ఓట్స్ వల్ల ప్రయోజనాలు ఇవే.. రక్తంలో చక్కెర నియంత్రణకు ఇది హెల్ప్ చేస్తుంది. ఇది తింటే ఎక్కువసేపు ఆకలి కానివ్వకుండా చేస్తుంది. అలాగే, బాడీలో ఉన్న అవరసరం లేని కొలెస్ట్రాల్ ను కూడా ఇది తగ్గిస్తుంది. అధిక బరువును తగ్గించడంలో ఇది కీలక పాత్ర వహిస్తుంది. జీర్ణక్రియ పనితీరుకు కూడా మెరుగుపరుస్తుంది.



కోస్పి దూకుడు.. శాంసంగ్, ఎస్‌కే హైనిక్స్ 23% జంప్



దక్షిణకొరియా సూచీ కోస్పి భారీగా పుంజుకొంది. వరుసగా మూడు రోజుల పాటు నష్టాలు చవిచూసిన సూచీ.. శుక్రవారం పైకెగిసింది. దాదాపు 18 శాతం మేర లాభపడింది. ఒక్కరోజులో ఈ స్థాయిలో లాభపడి సరికొత్త రికార్డు సృష్టించింది. దాదాపు 17.91 శాతం లాభంతో.. వెయ్యికి పైగా పాయింట్లు ఎగబాకి 6,595.45 వద్ద ట్రేడవుతోంది. దక్షిణకొరియాకు చెందిన ప్రధాన కంపెనీలైన ఎస్‌కే హైనిక్స్, శాంసంగ్ షేర్లు కూడా 23 శాతానికి పైగా రాణించడం గమనార్హం.

కారణాలు ఇవీ..
అమెరికా మార్కెట్లు నిన్న లాభాల్లో ముగియడం ఆసియా మార్కెట్లలో కొత్త ఉత్సాహం నింపింది. ముఖ్యంగా టెక్నాలజీ, చిప్ స్టాక్స్ రాణించడం కోస్పికి కలిసొచ్చింది. దీనికితోడు అమెజాన్ మెరుగైన త్రైమాసిక ఫలితాలు ప్రకటించడం ఆసియా మార్కెట్లలో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కోస్పికి కలిసొచ్చింది. దక్షిణకొరియాకు చెందిన ప్రధాన కంపెనీలైన ఎస్‌కే హైనిక్స్, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ 23 శాతం చొప్పున రాణించాయి. తైవాన్ సెమీకండక్టర్ మానుఫ్యాక్చరింగ్ కంపెనీ కూడా 10 శాతానికి పైగా రాణించడంతో కోస్పి దూసుకెళ్లింది. గత కొన్ని రోజులుగా కోస్పి దాదాపు 17 శాతానికి పైగా పతనమైంది. దీంతో కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు దిగడమూ దక్షిణ కొరియా సూచీ రాణించడానికి మరో ప్రధాన కారణమని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సైతం లాభాల్లో ట్రేడవుతున్నాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి సెన్సెక్స్ 313 పాయింట్ల లాభంతో 78,241.25 వద్ద, 100 పాయింట్ల లాభంతో నిఫ్టీ 24,417 వద్ద కొనసాగుతోంది.

స్టాక్ మార్కెట్ Stock Market

నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్ ఫ్రీ!



ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్.. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌తో జట్టు కట్టింది. తన ప్లస్ లాయల్టీ మెంబర్లకు నెట్‌ఫ్లిక్స్ మొబైల్‌ప్లాన్‌ను ఉచితంగా అందించనుంది. నెలవారీ షాపింగ్ ఆధారంగా ఈ రివార్డును ఇవ్వనుంది. ఆగస్టు 1 నుంచి కొత్త రివార్డు ప్రోగ్రామ్‌ను ప్రారంభించనుంది. ఒక క్యాలెండర్ నెలలో నాలుగు సార్లు రూ.299, లేదా అంతకంటే ఎక్కువ మొత్తం షాపింగ్ చేసిన వినియోగదారులకు ఈ మొబైల్ ప్లాన్ ఉచితంగా లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో ఆర్డర్లకు ఇది వర్తిస్తుంది. నాలుగో ఆర్డర్ పూర్తయిన నాటి నుంచి 30 రోజుల పాటు మొబైల్ ప్లాన్ చెల్లుబాటు అవుతుంది.

వన్‌ప్లస్ నుంచి ఎంట్రీ లెవల్ స్మార్ట్‌ఫోన్.. ఫీచర్లు ఇవే
ఆ తదుపరి నెల కూడా నిర్దిత ఆర్డర్ల విలువ దాటగానే నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను అన్‌లాక్ చేయొచ్చు. ప్రతి నెలా 4 ఆర్డర్లు పూర్తి చేయడం ద్వారా ఈ ప్రయోజనాన్ని ఉచితంగా కొనసాగించొచ్చు. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు కానివారూ ఈ ప్రయోజనాన్ని పొందొచ్చు. ఇందుకోసం 12 నెలల వ్యవధిలో 15 ఆర్డర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడే ప్లస్ మెంబర్‌షిప్‌కి అర్హత సాధిస్తారు. అయితే, మొబైల్ ప్లాన్‌లో ఒక మొబైల్/టాబ్లెట్‌లో ఏదో ఒకదాంట్లో మాత్రమే చూసేందుకు వీలవుతుంది. టీవీ లేదా ఇతర ప్లాన్‌లకు అప్‌గ్రేడ్ చేయడానికి కుదరదు. నెలలో 4 ఆర్డర్లు పూర్తయ్యాక ఫ్లిప్‌కార్ట్ యాప్‌లో My Accounts> Plus Page> Netflix Pageకి వెళ్లాలి. అక్కడ Claim Now పై క్లిక్ చేసి, మీ ఫోన్ నంబర్ లేదా ఇమెయిల్ ఐడీ ద్వారా లాగిన్ అయ్యి ఆఫర్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు.

భూపాలపల్లిలో హీరోయిన్ నిధి అగర్వాల్



భూపాలపల్లి, సెప్టెంబర్ 5 (నినాదం): భూపాలపల్లి లో కాసం ఫ్యాషన్స్ 30వస్టోర్ ను నిధి అగర్వాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా నటి మాట్లాడుతూ.. అధునాతన సెలక్షన్స్ తో నిత్య నూతన వెరైటీలతోకాసం ఫ్యాషన్స్ పేరుగాంచినదని ఈ స్టోర్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందనిచెప్పారు. స్థానిక భూపాలపల్లి శాసనసభ్యులు ఘంట సత్యనారాయణ రావు స్టోర్ నుప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ భూపాలపల్లి లో కాసం ఫ్యాషన్స్ప్రారంభించడం ఆనందంగా ఉందని ఇక్కడి ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండాలేటెస్ట్,వెరైటీస్ ఇక్కడే కొనుగోలు చేయవచ్చని అన్నారు. స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. కాసం షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసర్ నమశ్శివాయ, కాసం మల్లికార్జున్‌మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో గత ఐదు సంవత్సరాలుగా ప్రజల మన్ననలుపొందుతూ ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో 30 స్టోర్స్ ప్రారంభించామనిఅన్నారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలుతెలుపుతూ అధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైనవస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. తమ సంస్థ ద్వారా భూపాలపల్లి లోస్థానికులకు, నిరక్షరాశుల వారికి ప్రభుత్వ జాబ్ అవకాశాలు లేని వారికి 150 మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. సినీ నటి నిధి అగర్వాల్ ను చూడటానికి ఉదయం నుంచి భూపాలపల్లి చుట్టుప్రక్కల ప్రాంతవాసులు, అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకుల కేరింతలతోకాసం షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది.



మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకానికి ఆడపడచుల నీరాజనాలు

గత 3 నెలల్లో అదనంగా 97.20 లక్షల మంది ప్రయాణం
జులై ఆగస్టు సెప్టెంబర్ నెలలో విశేష ఆదరణ
డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యేక సర్వీసులు, ట్రిప్పుల సంఖ్య పెంపు
టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5 (సింగిడి): తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మహాలక్ష్మి" ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్రంలోని మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు బాటలు వేస్తూ విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఈ పథకానికి రోజురోజుకూ ప్రయాణికుల నుండి ఆదరణ పెరుగుతుండటంతో టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల అవసరాలకు తగినట్లుగా రవాణా సదుపాయాలను నిరంతరం విస్తరిస్తోంది. గత సంవత్సరం (2025)తో పోలిస్తే ఈ సంవత్సరం (2026) జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణించిన మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2025 త్రైమాసికంలో 3,467.91 లక్షల (34.67 కోట్లు) మంది ప్రయాణించగా,

మహాలక్ష్మి పథకం - మహిళా ప్రయాణికుల వివరాలు
MHL PASSENGERS (IN LAKHS) - COMPARISON REPORT

క్రమ సంఖ్య (S.No)	నెల (Month)	2026 (లక్షల్లో)	2025 (లక్షల్లో)	పెరుగుదల / వ్యత్యాసం (VARIANCE)
1	జూలై (JULY)	1185.10	1159.65	+25.44
2	ఆగస్టు (AUGUST)	1223.59	1175.32	+48.27
3	సెప్టెంబర్ (SEPTEMBER)	1156.43	1132.94	+23.49
	మొత్తం (TOTAL)	3565.11	3467.91	+97.20



2026 నాటికి అది ఏకంగా 3,565.11 లక్షలకు (35.65 కోట్లు) చేరింది. కేవలం ఈ మూడు నెలల కాలంలోనే గత ఏడాదితో పోలిస్తే అదనంగా 97.20 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ప్రయాణికుల రద్దీకి తగినట్లుగా ఆర్టీసీ చర్యలు తీసుకుంటుంది. ప్రధాన రూట్లలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ట్రిప్పుల సంఖ్యను పెంచుతున్నట్లు ఆర్టిసి విసి ఎండి వై నాగిరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న రూట్లను నిరంతరం పరిశీలిస్తూ, బస్సుల సంఖ్యను, ట్రిప్పులను పెంచడం ద్వారా మహిళలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని టీజీఎస్ ఆర్టీసీ అందిస్తోందన్నారు. ముఖ్యంగా అంతర్ జిల్లా, ప్రధాన మార్గాల్లో ట్రిప్పులను అదనంగా పెంచడం జరిగిందన్నారు. ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాలు, ఖమ్మం ఇల్లందు, ఇల్లందు కొత్తగూడెం, ఖమ్మం మధిర, సూర్యాపేట ఖమ్మం ఉత్తర తెలంగాణ, కరీంనగర్ రీజియన్: హుస్నాబాద్ కరీంనగర్, కరీంనగర్ గోదావరిఖని/మందమర్రి, హన్మకొండ కరీంనగర్ వరంగల్, ఉమ్మడి నల్గొండ రీజియన్: సంగారెడ్డి హన్మకొండ, హన్మకొండ తొర్రూరు, నల్గొండ దేవరకొండ, నల్గొండ సూర్యాపేట, దేవరకొండ మిర్యాలగూడ, అచ్చంపేట ? దేవరకొండ హైదరాబాద్, రాజధాని కనెక్టివిటీ సిద్దిపేట జీడీమ, నాగర్‌కర్నూలు హైదరాబాద్, కోస్గి హైదరాబాద్ నిజామాబాద్ డ ఉమ్మడి ఆదిలాబాద్ రీజియన్: బాన్సువాడ నిజామాబాద్, బోధన్ నిజామాబాద్, కామారెడ్డి ?రామాయంపేట దక్షిణ తెలంగాణ రీజియన్: కల్వకుర్తి మహబూబ్‌నగర్ రూట్లలో తెలంగాణ ఆర్టీసీ సంస్థ ప్రత్యేకంగా బస్సులు నడిపిస్తున్నట్లు వివరించారు. "మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుండి మహిళా ప్రయాణికుల సంఖ్య నిరంతరం పెరుగుతోందని ప్రయాణికుల నుంచి వస్తున్న డిమాండ్‌ను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో డిపో మేనేజర్లు, అధికారులు సమీక్షిస్తున్నారు. రద్దీకి అనుగుణంగా అదనపు ట్రిప్పులను, బస్సులను సమకూరుస్తున్నాం. రాబోయే పండుగల సీజన్లలో కూడా మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరిన్ని ప్రత్యేక సర్వీసులు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఆర్టీసీ ఎండి వై నాగిరెడ్డి వివరించారు.

భూ రీసర్వే పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 5 (సింగిడి): భూ రీసర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండలం వీరాయపల్లి గ్రామంలో భూ రీసర్వేలో భాగంగా చేపడుతున్న విలేజ్ బౌండరీ(హద్దుల గుర్తింపు) పనులను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో భూ రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రీసర్వేకు సంబంధించి రైతులకు ముందస్తుగా నోటీసులు అందజేయడంతో పాటు గ్రామ పంచాయతీలో పూర్తి సమాచారం అందించాలని ఆదేశించారు. గ్రామంలో రీసర్వే పనులను అక్టోబర్ 15లోగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. హద్దుల గుర్తింపు పనుల్లో జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం వీరాయపల్లి గ్రామంలో ఒంటరి మహిళా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రమీల అనే లబ్ధిదారురాలి ఇంటికి కలెక్టర్ వెళ్లి దరఖాస్తును పరిశీలించి వివరాలను స్వయంగా తనిఖీ చేసి ధ్రువీకరించారు. పింఛన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, దరఖాస్తుల వెరిఫికేషన్‌లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి గ్రామంలో





నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి అవసరానికి మించి ఖర్చు చేయకుండా, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు లోబడి నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా బేస్‌మెంట్‌లను అనవసరంగా ఎత్తు పెంచి అదనపు వ్యయం చేయవద్దని లబ్ధిదారులకు సూచించారు. ఈ విషయంలో అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం కోసం అర్హులైన లబ్ధిదారులకు గ్రామ స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, జెడ్పి సీఈవో యాదయ్య, ఇతర అధికారులు, స్థానిక గ్రామ సర్పంచ్ ఉన్నారు.

మెట్ కాని గూడ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ రహదారి మురుగునీటిమయం

మురికి కాల్వల నిర్మాణం, తాగునీటి పైప్ లైన్లు వేయాలని ప్రజావాణిలో వెల్ఫేర్ అసోసియేషన్ వినతి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ మెట్ కాని కూడా ప్రాంతంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే రహదారి పక్కన సరియైన మురికి కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో రోడ్ల పైననే మురుగునీరు ప్రవహిస్తుండడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 20 సంవత్సరాలుగా తాగునీటి సమస్య పరిష్కారం కోసం, మురుకు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి వినతి పత్రాల అందించిన ప్రయోజనం లేదని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో మల్లన్న గుట్ట పరిసర ప్రాంతాలలోని ప్రజల సౌకర్యార్థం శాశ్వత ప్రాతిపదికన మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టి, స్థానిక ప్రజల తాగునీటి అవసరాలకు అనుగుణంగా కావలసిన పైప్ లైన్లు ఏర్పాటు చేయాలని జలమండలి జనరల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. రహదారులపై మురుగునీరు ప్రవహిస్తుండడంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు వృద్ధి చెంది డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడి ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సమస్యలను గుర్తించి మురుగునీరు రోడ్లపై పారకుండా శాశ్వత ప్రాతిపదికన మురుగునీటి కాలువలు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించుటకు కావలసిన చర్యలు చేపట్టాలని ఫాక్స్ డైరెక్టర్ పరస శ్రీనివాస్ యాదవ్ జనరల్ మేనేజర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో పరుస శ్రీనివాస్ యాదవ్ తో పాటు హనుమంతు, శ్రీను అసోసియేషన్ సభ్యుడు పాల్గొన్నారు.

వార్డు సభ్యులు విధులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలి





నంగునూరు, అక్టోబర్ 5:(సింగిడి): గ్రామ పంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్ అన్నారు. వార్డు సభ్యులు తమ విధులు, బాధ్యతలు, అధికారాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలనలో వార్డు సభ్యులు ప్రజలకు మరియు పాలనా వ్యవస్థకు మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తారని తెలిపారు. గ్రామంలోని ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని గ్రామ పంచాయతీ సమావేశాల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించాల్సిన బాధ్యత వార్డు సభ్యులపై ఉందన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం, ప్రజారోగ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. అలాగే గ్రామ పంచాయతీ సమావేశాల్లో చురుకుగా పాల్గొని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా చర్చించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా అవగాహన కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని అన్నారు. శిక్షణా కార్యక్రమంలో వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, గ్రామ పంచాయతీ పాలన, సమావేశాల నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలపై అవగాహన తదితర అంశాలపై వివరించారు. శిక్షణ ద్వారా పొందిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, శిక్షణా సిబ్బంది, వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వార్డు సభ్యులు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధిలో మరింత క్రియాశీలకంగా పనిచేయాలని అధికారులు కోరారు.

మున్సిపల్ కార్మికుల వేతనాల్లో కోతలు విధిస్తే సహించేది లేదు

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్,అక్టోబర్ 5 (సింగిడి): మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాల్లో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా కోతలు విధిస్తే సహించేది లేదని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి ఏఐటీయూసీ బృందం వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వమే కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తాము ఉద్యమిస్తుంటే, కాంట్రాక్టర్లు మాత్రం వేతనాల్లో అడ్డగోలుగా కోతలు విధించడం దారుణమన్నారు. జీహెచ్ఎంసీ నుండి శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ లకు ఎలాంటి కోతలు లేకుండా పూర్తి నిధులు వస్తున్నప్పటికీ, కాంట్రాక్టర్ కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ మినహాయించిన తర్వాత పాత పద్ధతిలోనే రూ. 17,174ల నికర వేతనం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని జోనల్



కమిషనర్‌ను కోరారు. జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కాంట్రాక్టర్ కట్ చేసిన వేతనాలను వెంటనే కార్మికులకు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. రాజేంద్రనగర్ జోన్ వ్యాప్తంగా ఉన్న కార్మికులందరికీ ఒకే విధంగా వేతనాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ అనిల్, చంద్రయ్య, చంద్రమోహన్, వినయ్, శంకరయ్య, కృష్ణ, శ్రీకాంత్, వెంకటేష్, సురేష్, జగదీష్, శాంసన్, రాజు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బుద్వేల్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, అక్టోబర్ 5 (సింగిడి): భూగర్భ జలాల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. బుద్వేల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా నిర్మించిన 'రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్' ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వర్షపు నీటిని వృథా చేయకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భంలోకి మళ్లించడం వల్ల భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడిని నివారించవచ్చని తెలిపారు. పాఠశాలల్లో ఇటువంటి జల సంరక్షణ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా విద్యార్థులలో చిన్నతనం నుంచే పర్యావరణ స్పృహ, నీటి పొదుపుపై అవగాహన పెరుగుతుందన్నారు. నియోజకవర్గంలో భూగర్భ జలమట్టాలను పెంచేందుకు హెచ్ఎం



డబ్ల్యూ ఎస్ ఎస్ బి చేపడుతున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎం, డీజీఎం, ఎంఈఓ లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పార్కులో అదనపు కమిషనర్ పర్యటన

ప్రజా సౌకర్యాల కల్పనకు విజ్ఞప్తి





కుత్బుల్లాపూర్, అక్టోబర్ 5 (సింగిడి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్, ప్రగతి నగర్ 276వ డివిజన్‌లో ఉన్న ఎన్టీఆర్ పార్కును అదనపు కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. వాకర్స్‌తో మాట్లాడి పార్కులోని అత్యవసర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్కులో లైట్ల ఏర్పాటు చేశారు. పార్కులో మరుగుదొడ్ల సౌకర్యం, ఓపెన్ జిమ్ పరికరాలకు సంబంధించిన సమస్యలు, ఇతర అవసరాలను వారి దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, దండగుల స్వామి, ఎల్లయ్య, ముత్యాలు, ఆల్విన్ ఉద్యోగులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు. నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్ ప్రాంతాల్లో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అదనపు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. పిల్లలు, యువత, క్రీడాకారుల కోసం స్టేడియం, క్రీడా మైదానం ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యం కల్పించాలన్నారు. కూరగాయలు, మాంసాహార విక్రయాల కోసం ప్రత్యేక మార్కెట్ స్థలం కేటాయించాలని కోరారు. ఈ అవసరాల కోసం రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని, అనువైన స్థలాలను గుర్తించి, వీలైనంత త్వరగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మనవి చేశారు. ఈ ప్రజా సౌకర్యాలను కల్పిస్తే నిజాంపేట్ సర్కిల్ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజల అవసరాలపై స్పందించి చర్యలు తీసుకునే అధికారులకు ప్రజలందరూ కృతజ్ఞులుగా ఉంటారని అదరపు కమిషనర్ కు వివరించారు.

ఆడబిడ్డల ఆత్మగౌరవానికి అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం

తల్లిదండ్రుల కష్టాలకు కళ్యాణలక్ష్మితో ఊరటను కల్పించిన మహా నాయకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్
కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ప్రారంభమై 12 ఏళ్లు పూర్తి
కెసిఆర్ చిత్రపటానికి పక్షిరాభిషేకం



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 5 (సింగిడి): ఆడబిడ్డల ఆత్మగౌరవానికి అండగా, తల్లిదండ్రుల కష్టాలకు కళ్యాణలక్ష్మితో ఊరటను కల్పించిన మహా నాయకుడు తెలంగాణ రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని పలువురు బి ఆర్ ఎస్ పార్టీ మహిళా నేతలు తెలిపారు. కళ్యాణలక్ష్మి / షాది ముబారక్ పథకాలను ప్రారంభించి ఈ నెలతో 12 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బిఆర్ఎస్ ఎల్బీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆదేశాల మేరకు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం(క్షీరాభిషేకం) నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదింటి ఆడబిడ్డ ఆత్మగౌరవంతో బ్రతికేలా తల్లిదండ్రులకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా ఇంటి పెద్దగా రూ. 1,01,116/- లను అందించి నిరుపేదల ఇళ్లల్లో సంతోషాలను అందించిన మహా నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్లకు చెందిన మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

యువతే దేశ భవిష్యత్తు.. రాజకీయాల్లోకి రావాలి

సాదుల పవన్ కుమార్



నంగునూరు, అక్టోబర్ 5:(సింగిడి): యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ పిలుపునిచ్చారు. నంగునూరు మండల కేంద్రంలో సోమవారం యువజన కాంగ్రెస్ మండల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మండల, గ్రామ స్థాయిలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో యువజన కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేసి, మండలాల వారీగా బలమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

యువజన కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ వాహబ్ మాట్లాడుతూ యువజన నాయకులు గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ రషీద్, ఆత్మా కమిటీ జిల్లా డైరెక్టర్ అజ్మత్, జిల్లా మైనారిటీ నాయకులు ఆతిఫ్, నాయకులు మంగళారపు వెంకటేశ్, సిర్రం బాను, సాయికుమార్, మహేశ్, అఖిల్, నవీన్, రాజు, విగ్నేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతు కుటుంబానికి కరీంనగర్ డెయిరీ అండ

ఐత్ రాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్



సుల్తానాబాద్, (సింగిడి): సుల్తానాబాద్ మండలం ఐతరాజపల్లి గ్రామానికి చెందిన తోటి పాడి రైతు ఈర్ల శంకరయ్య మృతి చెందడం పట్ల పాల ఉత్పత్తిదారుల సంస్థ సభ్యు లు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారు డిగా గుర్తింపు కా ర్డు కలిగి ఉండటంతో, డెయిరీ తరఫున అంత్యక్రియ ల ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజే శారు. ఈ సందర్భం గా గ్రామ సర్పంచ్ దికొండ భూమేష్, ఉపసర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు కల్వాల సంపత్, కార్యదర్శి తి ప్పారపు అనిల్, సూపర్‌వైజర్ దుర్గ ప్రసాద్ త దితరులు శంకరయ్య కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదాసు నర్సయ్య, తొంటి సదయ్య, ఈర్ల మల్లయ్య, ఈర్ల సంపత్తో పాటు పాల ఉత్ప త్తిదారుల సంస్థ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి సంస్థ తరఫున అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

ఆపద వేళ ఆదుకున్న చేయి.. అమెరికా నుండి స్వదేశం వరకు!

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



మంచిర్యాల,(సింగిడి): విదేశీ గడ్డపై అనుకోని ప్రమాదం.. కన్నకూతురు ప్రాణాపాయ స్థితిలో ఉందన్న సమాచా రం.. ఏం చేయాలో తెలియని తల్లిదండ్రుల ఆవేదన.. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రజాప్రతినిధి అందించిన చేయూత ఆ కుటుంబానికి కొండంత ధైర్యాన్నిచ్చింది. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, అవసరమైన సహాయాన్ని అందించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావుకు నస్పూర్‌కు చెందిన లగిశెట్టి స్పందన, ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

చికాగోలో విషాద ఘటన..

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ పట్టణానికి చెందిన లగిశెట్టి శ్రీనివాస్ కుమార్తె స్పందన ఎంఎస్ చదువుకునేం దుకు అమెరికాలోని చికాగో వెళ్లారు. ఈ క్రమంలో మే 31న చికాగోలోని మెట్రో స్టేషన్‌లో ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్ర గాయాలపాలై కోమాలోకి వెళ్లారు. ఆమెను అక్కడి ప్రైవేట్ ఆసుప త్రిలో చికిత్సకు తరలించారు. కుమార్తె పరిస్థితి గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

వెంటనే స్పందించిన ఎమ్మెల్యే..

కుమార్తె పరిస్థితి, అమెరికా వెళ్లాల్సిన అత్యవసర పరిస్థితిని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. తల్లిదండ్రులు అమెరికా వెళ్లేందుకు అవసరమైన పాస్‌పోర్టు, వీసా మంజూరు విషయంలో సీఎంవో అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఫలితంగా జూలై 2న స్పందన తల్లిదండ్రులు అమెరికా వెళ్లేలా ఏర్పాట్లు జరిగాయి.

ఖర్చులకు రూ. 3 లక్షల సాయం

అమెరికా ప్రయాణానికి సంబంధించిన విమాన టికెట్లు, ఇతర అత్యవసర ఖర్చుల కోసం ఎమ్మెల్యే రూ. 3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సహాయంతో తల్లిదండ్రులు అమెరికా వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ కుమార్తె స్పందనను పరామర్శించారు. అనంతరం స్పందనతో కలిసి స్వదేశానికి తిరిగి వచ్చారు. స్వదేశానికి చేరుకున్న అనంతరం స్పందన, ఆమె తల్లిదండ్రులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో స్పందించి, అమెరికా వెళ్లేందుకు సహకరించడంతో పాటు ఆర్థికంగా అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. స్పందన కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వ సాయం మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా తోడ్పాటు అందించడం ద్వారా ప్రజాప్రతినిధులు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ఈ ఘటన చాటిచెబుతోంది. విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థికి అనుకోని ప్రమాదం ఎదురైన వేళ.. కుటుంబం ఆందోళనలో ఉన్న సమయంలో స్థానిక ప్రజాప్రతినిధి చొరవ వారికి కొంత ఊరటనిచ్చింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్ ఎంబాడి కుమారస్వామి, టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్, నాయకులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల గోడు వినండి... పరిశ్రమలను కాపాడండి

రైస్ మిల్లర్ల సమ్మెకు సిఐటీయు సంపూర్ణ మద్దతు
సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



సుల్తానాబాద్, (సింగిడి): రైస్ మిల్లు యజమానుల సమస్యలనుపరిష్కరిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారితో చర్చ లు జరిపి, సమ్మెను నివారించి పరిశ్రమ సజావుగా కొనసాగేందుకు చర్యలుతీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు.గత నాలుగు రోజులుగా తమ సమస్య లను పరిష్కరించాలని రైస్ మిల్లు యజమాను లు సమ్మె చేస్తున్న నేపథ్యంలో వారికి మద్దతుగా ఆదివారం సుల్తానాబాద్ రైస్ మిల్ లా వద్ద సీఐ టీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లా డుతూ రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ నాయక త్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి సమస్య లకు పరిష్కారం చూపాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు రెండు లక్షల మంది, పెద్దప ల్లి జిల్లాలో సుమారు ఎనిమిది వేల కుటుంబాలు రైస్ మిల్లు పరిశ్రమపై ప్రత్యక్షంగా ఆధారపడి ఉ పాధి పొందుతున్నారని తెలిపారు. గుమస్తాలు, ఆపరేటర్లు, మహిళా కార్మికులు, లారీ డ్రైవర్లు, హమాలీలు తదితర అనేక వర్గాలకు ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తోందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వహయాం వరకు రైస్ మిల్లు యజమానులకు రావాల్సిన సు మారు రూ. 9 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉ న్నాయని ఆయన పేర్కొన్నారు.రైస్ మిల్లు పరిశ్ర మను అనేక సమస్యలు వెంటాడుతున్నాయని, వాటన్నింటినీ పరిష్కరించే బాధ్యత రాష్ట్ర ప్రభు త్వానిదేనని ముత్యంరావు అన్నారు. ప్రభుత్వం వెంటనే రైస్ మిల్లు యజమానులతో చర్చలు జ రిపి, సమ్మెకు ముగింపు పలికేలా చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, సీఐటీయూ మండల కో-కన్వీనర్ మాతంగి రాజ మల్లు, రైస్ మిల్లు ఆపరేటర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మచారి, బండారి స్వామి, బచ్చన్ దేవ్, స్వామి, లింగయ్య, సది, మహేష్, శీను, మహేందర్, విలాస్, శంకరయ్య, రమేష్, ఓదెలు, కుమార్, సంపత్, ప్రభాకర్, ఎల్లయ్య, రవీందర్, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో సమానత్వం కోసం బీఎంఎస్ గళం

సింగరేణి లో జాతీయ సంఘాలకు సమాన అవకాశాలు!



మంచిర్యాల, (సింగిడి): సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలనేడిమాండ్ తెరపైకి వచ్చింది. గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి కొత్త సంఘానికి గుర్తింపు ఇచ్చే వరకు కోల్‌ఇండియా లిమిటెడ్ (సీఐఎల్)లో అమలవుతున్న విధానాన్ని సింగరేణిలోనూ అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) డిమాండ్ చేసింది. అన్నిజేబీసీసిఐ ప్రతినిధి జాతీయ కార్మిక సంఘాలకు సమాన హోదా, సమాన అవకాశాలు కల్పించాలని కోరింది. శ్రీరాంపూర్ ఏరియాలో ఆదివారం నిర్వహించిన బీఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ.. సింగరేణిలో ఇప్పటివరకు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ఏడుసార్లు నిర్వహించారని తెలిపారు. 2023 డిసెంబరు 27న ఏడో దఫా ఎన్నికలు జరిగాయని, ఆ గుర్తింపు సంఘం పదవీకాలం 2025 డిసెంబరు 27తో ముగిసిందని పేర్కొన్నారు. గుర్తింపు సంఘాల పదవీకాలం ముగిసినా కొత్త ఎన్నికల నిర్వహణపై స్పష్టత లేకపోవడం కార్మిక వర్గాల్లో చర్చకు దారితీస్తోందని పేర్కొన్నారు. సింగరేణిలో పలు కార్మిక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, సంస్థ పరిరక్షణ, కార్మిక సంక్షేమం, 12వ వేతన కమిటీకి సంబంధించిన అంశాలపై కూడా స్పష్టత అవసరమని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం వివిధ సంఘాలతో చర్చలు జరుపుతున్న సమయంలో పదవీకాలం ముగిసిన గుర్తింపు సంఘానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం సముచితం కాదని అభిప్రాయపడింది. కొత్త గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు అన్ని జేబీసీసీఐ ప్రతినిధి సంఘాలను సమాన ప్రాతిపదికన పరిగణించాలని కోరింది. కోల్‌ఇండియాలో జేబీసీసీఐ ప్రాతినిధి జాతీయ కార్మిక సంఘాలు కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని బీఎంఎస్ నేతలు తెలిపారు. అదే విధంగా సింగరేణిలోనూ జేబీసీసీఐ సంఘాలన్నింటికీ సమాన హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలపై జరిగే చర్చలు, సమావేశాలు, సంప్రదింపులు, ఇతర అధికారిక కార్యక్రమాలకు అన్ని ప్రతినిధి సంఘాలను సమానంగా ఆహ్వానించాలని కోరారు. కొత్త గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించే వరకు ఈ విధానాన్ని కొనసాగించాలని యాజమాన్యాన్ని కోరారు.

14న యాజమాన్యానికి వినతి...

తమ డిమాండ్లపై ఈ నెల 14న గని మేనేజర్లు, వివిధ విభాగాల అధికారులతోపాటు జనరల్ మేనేజర్ కార్యాలయాల్లో మెమోరాండాలు అందజేయనున్నట్లు యాదగిరి సత్తయ్య తెలిపారు. సీఐఎల్‌లో అమలవుతున్న విధానాన్ని పరిశీలించి సింగరేణిలోనూ జాతీయ సంఘాలకు సమాన హోదా, సమాన ప్రాతినిధ్యం, సమాన అవకాశాలు కల్పించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

వాస్తవ లాభాలు ప్రకటించాలి

మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని బీఎంఎస్ డిమాండ్ చేసింది. సంస్థ సాధించిన వాస్తవ లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరింది. కార్మికుల కష్టార్జితంతో సంస్థకు వచ్చిన లాభాల్లో వారికి దక్కాల్సిన వాటా ప్రకటించడంలో జాప్యం చేయకుండా యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. సమావేశంలో ఏరియా కార్యదర్శి రాజారాం కిరణ్‌కుమార్, జాయింట్ సెక్రటరీలు జెల్ల తిరుపతి, అప్పాల బీరయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలు మిట్ట మధుకర్, కనవేని సాగర్, ఆఫీస్ సెక్రటరీ బుర్ర అరుణ్‌కుమార్‌గౌడ్, పిట్ సెక్రటరీలు కొమ్ము బాపు (ఎస్‌అండ్‌పీఎస్), బొంపల్లి రమేష్ (ఎస్‌ఆర్‌పీ-3), గొల్ల సురేష్ (ఎస్‌ఆర్‌పీ ఓసీ), కుంట రాజు (ఆర్‌కే-7), అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు చల్ల శ్రీనివాస్ (ఎస్‌ఆర్‌పీ-3), కాళహస్తి రాజరాజేశ్వరరావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

జగన్ కుటుంబానికి వ్యాళ్ల హరీష్ రెడ్డి భరోసా..!!

ఆపదలో ఆత్మీయ భరోసా.. రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన బీఆర్ఎస్ యువ నాయకుడు



పాలకుర్తి,(సింగిడి): ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు డు, మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ కుటుంబాన్ని ఆదుకునేం దుకు బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు, ఎన్ఆర్ఐ వ్యాళ్ల హరీష్ రెడ్డి ముందుకొచ్చారు. జగన్ మృతితో విషాదంలో ఉన్న కుటుంబానికి తన వంతుగా అండగా నిలుస్తూ రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందించ నున్నట్లు హరీష్ రెడ్డి ప్రకటించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ తరఫున మరో రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందించను న్నట్లు తెలిపారు. మొత్తంగా రూ. 2 లక్షల ఆర్థిక సహాయంతో జగన్ కుటుంబానికి భరోసా కల్పించనున్నట్లు హరీష్ రెడ్డి పేర్కొన్నారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తున్నామని, కుటుంబ సభ్యులకు తమ సహకారం ఎల్లప్పు డూ ఉంటుందని ఆయన తెలిపారు. ప్రకటించి న ఆర్థిక సహాయాన్ని త్వరలోనే జగన్ కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు సమాచారం.

విగ్రహం కాదు.. ఓ మొక్కకు నాంది!

గణనాథుడి ఆశీస్సులు.. మొక్కల రూపంలో జీఎం శ్రీనివాస్



మంచిర్యాల, (సింగిడి): వినాయక చవితి వేడుకల్లో భక్తితోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలనే సందేశాన్ని సింగరేణి సంస్థ చాటిచెప్పింది. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు ప్రత్యామ్నాయంగా విత్తనాలతో కూడిన మట్టి గణపతులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసింది. పూజ అనంతరం అదే విగ్రహం మొక్కగా మారే లా రూపొందించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకత గా నిలిచింది. నస్పూర్ సీఈఆర్ క్లబ్ ప్రాంగణంలో ఆదివా రం శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో విత్తన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేపట్టారు. ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు ఉమారాణితో కలిసి సేవా సభ్యులు, మహిళలు, చిన్నారులు, స్థానికులకు విగ్రహాలను అందజేశారు. గణపతి నిమజ్జనాల అనంతరం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు, రసాయన రంగులు చెరువులు, నదుల్లో కలవడం వల్ల నీటి వనరులపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. నీరు కలుషితమై చేపలు, ఇతర జలచరాలు మృత్యువాత పడే పరిస్థితులు ఏర్పడు తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మట్టి గణపతుల ను ప్రోత్సహించడం ద్వారా భక్తి-పర్యావరణ పరిరక్షణ ను సమన్వయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

విగ్రహమే కాదు.. ఓ మొక్కకు నాంది..

విత్తన మట్టి గణపతులలో విత్తనాన్ని అమర్చడం కార్యక్ర మానికి మరో విశిష్టత. వినాయక చవితి అనంతరం విగ్రహాన్ని ఇంటి ప్రాంగణంలోనే నీటితో తడిపితే అందులోని విత్తనం మొలకెత్తి మొక్కగా ఎదుగుతుందని జీఎం వివరించారు. ప్రతి ఇంటి నుంచి ఒక మొక్క పెరిగితే భవిష్యత్‌లో పచ్చదనం పెరగడంతోపాటు వాయు కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడు తుందని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణను సంస్థ సామాజిక బాధ్యతగా భావిస్తూ ప్రతి ఏటా సింగరేణి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మట్టి గణపతుల పంపిణీ చేపడుతున్నట్లు జీఎం తెలిపారు. ఖర్చుకు వెనకాడ కుండా వేలాది మట్టి విగ్రహాలను ప్రజలకు అందిస్తున్నా మని చెప్పారు. వేడుకల్లో పర్యావరణ స్పృహ పెంచడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. వినాయక చవితి అంటే భక్తి, ఉత్సాహానికి ప్రతీక. అయితే పండుగ ముగిసిన తర్వాత ప్రకృతిపై పడే భారాన్ని కూడా గుర్తించాల్సిన అవసరం ఉంది. మట్టి గణపతులను పూజించడం, సహజ రంగులను వినియోగించడం, నిమజ్జనాన్ని పర్యావరణహితంగా నిర్వహించడం ద్వారా పండుగను మరింత అర్థవంతంగా మార్చవచ్చు. ఒక విగ్రహం.. ఒక మొక్కగా మారితే పండుగ సందేశం ఇంటి గడప దాటి పర్యావరణ పరిరక్షణ వరకు విస్తరి స్తుంది. కార్యక్రమంలో సీఎంఓఐ ప్రతినిధి పద్మ, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్ మురళి, సంక్షేమ అధికారి ఓంకారి బాబు, సేవా సెక్రెటరీ కొట్టే జ్యోతి, ఇతర అధికారులు, సేవా సభ్యులు, మహిళలు, చిన్నారులు, స్థానికులు పాల్గొన్నారు.

రెండు దశాబ్దాల వైద్య సేవలకు ప్రతిష్టాత్మక పురస్కారం..!!

పారంపర్య ఆయుర్వేద వైద్యానికి అంకితమైన చిదురాల రవీందర్‌కు ఘన సత్కారం



గోదావరిఖని, (సింగిడి): పారంపర్య ఆయుర్వేద వైద్య రంగంలో రెండు దశాబ్దాలుగా నిరం తర సేవలందిస్తూ ప్రజలకు వైద్యాన్ని చేరువ చేస్తున్న వైద్యులు చిదురాల రవీందర్కు ప్రతిష్టాత్మక ఉత్తమ వైద్య పురస్కారం లభించింది. భద్రాచలంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ పారం పర్య వైద్య మహాసభ సంఘం ద్వితీయ మహాసభల్లో ఆయన సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు.

ఐదు రాష్ట్రాల వైద్యుల సమక్షంలో ఘన సన్మానం

మూడు రోజులపాటు జరిగిన మహాసభలకు తెలంగాణ తో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన పలువురు పారంపర్య వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ అమరావతి శైవక్షేత్ర పీఠాధిపతి శివ స్వామి చేతుల మీదుగా చిదురాల రవీందర్ ఉత్తమ వైద్య పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు దొంతి యాత్రి మహర్షి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, గౌరవ అధ్యక్షులు సర్జన్ రమేష్, రామంచి శ్రీనివాస్, భాను ప్రకాష్, ప్రముఖ వైద్యులు రవి వర్మ, జమాల్ ఖాన్, సీహెచ్ శ్రీనివాసన్, పద్మారావు, మోహన్ తదితరుల సమక్షంలో ఆయనను ఘనంగా సన్మానించారు.

20 ఏళ్లుగా ఆయుర్వేదానికి అంకితభావంతో సేవలు

చిదురాల రవీందర్ గత 20 ఏళ్లుగా శ్రీ లక్ష్మీ ఆయుర్వేద నిలయం ద్వారా వైద్య సేవలను కొనసాగిస్తున్నారు. ప్రకృతి సిద్ధమైన మూలికలు, ఆయుర్వేద విధానాలపై తనకున్న పరిజ్ఞానంతో ఔషధాలను తయారు చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద విధానంలో చికిత్స, ఔషధాలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు. పారంపర్య వైద్యానికి గుర్తింపుగా పురస్కారం పారంపర్య వైద్య విధానాలను పరిరక్షించడంతో పాటు వాటి ప్రాధాన్యతను ప్రజలకు వివరించే దిశగా రవీందర్ చేస్తున్న సేవలు అభినందనీయమని మహాసభ ప్రతినిధులు పేర్కొన్నారు. వైద్యాన్ని కేవలం వృత్తిగా కాకుండా ప్రజాసేవగా భావిస్తూ ముందుకు సాగుతున్న ఆయనకు ఈ పురస్కారం లభించడం రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి గర్వకారణమని పలువురు అభినందించారు.ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించడమే లక్ష్యం.తన రెండు దశాబ్దాల వైద్య సేవలను గుర్తించి ప్రతిష్టాత్మక పురస్కారంతో సత్కరించిన తెలంగాణ పారంపర్య వైద్య మహాసభ సంఘం ప్రతినిధులకు చిదురాల రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆయుర్వేద వైద్య సేవలను మరింత విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు

ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

14న గణనాథుడి ప్రతిష్ఠాపన.. 23న సామూహిక నిమజ్జనం
హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఉత్సవాలు నిర్వహించాలి : గణేష్ ఉత్సవ సమితి



గోదావరిఖని,(సింగిడి): గణేష్ నవరాత్రి ఉత్సవాలను హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయా లను ప్రతిబింబించేలా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చాలని గణేష్ ఉత్సవ సమితి, బ్రాహ్మణ సంఘం పిలుపునిచ్చా యి. ఈ మేరకు శారదానగర్‌లోని విశ్వహిందూ పరిషత్ భవనంలో గణేష్ ఉత్సవ సమితి, బ్రా హ్మణ సంఘం ఆధ్వర్యంలో సమావే శం నిర్వహించారు. సమావేశం లో గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సెప్టెం బర్ 14, సోమవారం గణనాథుడి ప్రతిష్ఠా పన, సెప్టెంబర్ 23, బుధవారం సామూ హిక నిమజ్జన కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు ప్రకటించారు. గోదావరి ఖని-రామగుండం కార్పొరే షన్ పరిధి లోని గణేష్ మండపాల నిర్వాహకులు ఈ కార్యక్ర మాన్ని సమన్వయంతో నిర్వహిం చాలని సూచించారు. మన ప్రాంతంలో తొమ్మిది రోజుల పాటు గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించి, పదో రోజున నిమజ్జ నం చేయడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా ఉత్సవాలను భక్తి, శాంతి, క్రమశి క్షణతో నిర్వహిం చాలని కోరారు. గణేష్ ఉత్సవా లు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమా లకే పరిమితం కాకుండా హిందూ సంస్కృతి, సంప్రదాయాలను నేటి యువ తకు పరిచయం చేసే వేదికగా నిలవాలని సమావేశంలో సూచించారు. మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వ హించి, మన సంప్రదాయాలు, విలువల ను భవిష్యత్ తరాలకు అందిం చాలని పిలుపునిచ్చా రు. అలాగే ప్రతి గణేష్ మండపంలో శ్రీ బాల గంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాల ను ఏర్పాటు చేసి, గణేష్ ఉత్స వాల నిర్వ హణ వెనుక ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత ను యువతకు తెలియజేయా లని కోరారు. ఉత్సవాలు ఎలాంటి అవాం ఛనీయ ఘటనలకు తావులేకుండా భక్తి శ్రద్ధలతో, సోదరభా వంతో నిర్వహించి విజయవం తం చేయా లని గణేష్ మండ పాల నిర్వా హకులకు సూచిం చారు. గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కొల్లూరి శ్రీనివాస్, కార్యదర్శి రావుల శ్రీనివాస్, అయోధ్య రవీందర్, అడిగొప్పుల రాజు, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వొజ్జల వెంకటేశ్వర శర్మ, గోవర్ధనగిరి శశిధర ఆచార్యులు, మాధవ రపు వెంకటరావు, ఇసంపల్లి వెంకన్న, మునిగాల సంపత్, మ్యాడగొని రవీంద ర్, సంపత్ యాదవ్, ములుకుంట్ల శ్రీనివాస్, ఆరెల్లి జలంధర్, మొడెం సురేం దర్, బండ సమ్మన్న, కొండపర్తి లింగన్న, మెడగొని అరవింద్, బండ రాజే శం, రాజ మల్లు, మద్దెల శ్రీనివాస్, మోహన్, లలిత మ్మ, భవాని, వీణ, లక్ష్మీనారా యణ, రాజన్న, పవన్ శర్మ, పంశీ శర్మ, రాజ నరే శ శర్మ, జిమ్ము సమ్మన్న, గుండు శ్రీనివాస్ పాల్గొన్నారు.

18 ఏళ్లుగా మట్టి గణపతే.. పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ.. ప్రజల్లో పర్యావరణ చైతన్యం నింపుతున్న సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్



సుల్తానాబాద్,(సింగిడి): "మట్టి గణప తిని పూజిద్దాం.. పర్యావరణాన్ని ర క్షిద్దాం" అనే నినాదంతో యువ సంకల్ప ఫౌండేష న్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా ఉచి తంగా మట్టి గణపతుల పంపిణీ చేస్తూ ప్రజల్లో ప ర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పి స్తున్నారు. సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగి స్తున్న సామాజిక కార్యకర్త, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ ప్రజలకు ఆద ర్శంగా నిలుస్తున్నారు. సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని గాంధీ నగర్ తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వ ర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి గణనాథులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ.. వినాయక నవరాత్రుల్లో మట్టి గణపతు లను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా సంప్రదాయా న్ని కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించా లని పిలుపునిచ్చారు.

18 ఏళ్లుగా మట్టి గణపతుల పంపిణీ...

పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలతో త యారయ్యే విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతులను పూజిం చేలా ప్రజలను ప్రోత్సహించడమే తమ కార్యక్ర మం ప్రధాన ఉద్దేశమని తుమ్మ రాజ్ కుమార్ తెలి పారు. యువత, విద్యార్థులు, ప్రజల్లో పర్యావరణ స్పృహ పెంచేందుకు ఈ కార్యక్ర మాన్ని ప్రతి సంవ త్సరం కొనసాగిస్తున్నామని చెప్పారు.

భక్తితో పాటు బాధ్యత కూడా అవసరం...

వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనం దోత్సాహాలతో జరుపుకోవాలని, అదే సమయం లో పర్యావరణ పరిరక్షణను కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘ టనలకు తావులేకుండా



శాంతియుత వాతావర ణంలో ఉత్సవాలను నిర్వహించు కోవాలని ప్రజల కు సూచించారు. సేవా కార్యక్రమంలో యువ సం కల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, ముఖ్య సభ్యులు విశ్వనాథ్, గాలిపెల్లి కుమార్,

ఇల్లందకుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గూడెపు



జమ్మికుంట, (సింగిడి): ఇల్లంతకుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మల్యాల గ్రామానికి చెందిన గూడెపు ఓదెలు ను రాష్ట్ర చైర్మన్ మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియమిం చారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఈ విషయంపై ఓదెలు మాట్లాడుతూ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గూడెపు ఓదేలు కు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నియామక పత్రం అందించడం జరిగిందని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణకి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ హుజురాబా ద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిత్యం కృషి చేస్తానని గూడెపు ఓదెలు తెలిపారు.

దళిత ద్రోహి.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

దళితుల అకౌంట్లో నే దళిత బంధు నిధులు
దళిత బంధు ఆత్మగౌరవ సభలో ప్రణవ్



జమ్మికుంట, (సింగిడి): దళిత బంధు నిధుల విషయంలో దళితులను మోసం చేసి వారికి నిధులు రాకుండా అడ్డుకున్న దళిత ద్రోహి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ధ్వజ మెత్తారు. జమ్మికుంట పట్టణంలో దళిత బంధు ఆత్మ గౌరవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడే ప్రతి మాట అబద్ధమని సోషల్ మీడియా వేదికగా కొత్త డ్రామాకు తెరతీస్తూ లబ్ధిదారుల అకౌంట్లో ఉన్న డబ్బులు 50 కోట్ల రూపాయలు వెనుకకు తీసుకున్నారని చెప్పడంలో నిజం లేదని మండిపడ్డారు. అసత్యపు మాటలతో దళితులను మోసం చేస్తూ నిధులు వెనుకకు వెళ్లాలని నిరూపించాలని లేకపోతే ముక్కు నేలకు రాసి దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గాన్ని ఎన్నికల సమయంలో వాడుకోవడమే తప్ప వారి సంక్షేమం కోసం ఆలోచించిన వాడైతే ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. మొదటినుండి దళిత సమాజానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యతిరేకమని దళితులు ఆయన మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని నిధులు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేసేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మండలాధ్యక్షుడు పరశురామారావు కాంగ్రెస్ నాయకులు సాయిని రవి పర్లపల్లి నాగరాజు రాచపల్లి సాగర్ మొలుగూరి సదయ్య గూడెపు సారంగపాణి దొడ్డే సదానందం కౌన్సిలర్లు చందా రాజు పాతకాల అనిల్ యాట్ల అశోక్ పొనగంటి విష్ణు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో కుటుంబాలకు ఆపన్నహస్తం సిఏం సహాయనిధి

26 మందికి రూ.12 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



కరీంనగర్,7(సింగిడి): వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ముకరంపురలోని తన కార్యాలయంలో బుధవారం 26 మంది లబ్ధిదారు లకు మొత్తం రూ. 12 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, 30 నెలల క్రితం ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, ఇప్పటివరకు దాదాపు వెయ్యి మందికి పైగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశామని తెలిపారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెక్కులు పొందిన వారిలో ముప్పిడి స్వప్న, గట్టు కమల, ఎండీ కలీమొద్దీన్, పెనుకుల సాయికిరణ్, తాటికొండ రాజిరెడ్డి, చిప్ప శంకరమ్మ, షమీద్ బేగం, షేక్ షకీల్ అహ్మద్, పెరుక రాజేందర్, బి. కుమారస్వామి, చిప్ప రవీందర్ తదితరులు ఉన్నారు.

మాచనపల్లి వాసుకి దక్కిన అరుదైన గౌరవం

గవర్నర్ చేతుల మీదుగా
డాక్టరేట్ పట్టా పొందిన లింగారెడ్డి



జమ్మికుంట,(సింగిడి): జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డి, ఉస్మానియా విశ్వ విద్యాలయం కామర్స్ విభాగం లో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార సంస్థలలో ఆర్థిక సాంకేతిక సేవలు అనే అంశం పై ఆచార్య కనుకుంట్ల శంకరయ్య ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు గాను విశ్వ విద్యాలయం ప్రకటించిన డాక్టరేట్ పట్టా ను హైదరాబాదులో జరిగిన 85 వ స్నాతకోత్సవం లో విద్యాలయం ఛాన్సలర్ రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్ల చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందు కున్నారు. ఈ కార్యక్రమంలో, భారత్ బయోటెక్ డైరెక్టర్ ప్రముఖ శాస్త్ర వేత్త డాక్టర్ కృష్ణా ఎల్లా, ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి , ప్రొఫెసర్ పాట్రిక్ అంటోని, ప్రొఫెసర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్
ప్రభుత్వ పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించిన చైర్మన్



జమ్మికుంట, (సింగిడి): జమ్మికుంట ప్రభుత్వ బాలుర పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ జమ్మికుంట పట్టణ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారి హేమలత పట్టణ ఎస్సై రమేష్ తో కలిసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడలతో మానసిక శారీరక ప్రశాంతత లభిస్తుందని చాలామంది పిల్లలు ఈ రోజుల్లో మైదానంలో ఆడకుండా కేవలం మొబైల్ ఫోన్తో ఎక్కువసేపు గడుపుతున్నారని అది మంచి అలవాటు కాదని కచ్చితంగా క్రీడా మైదానంలో ఆటలు ఆడుకోవాలని సూచించారు. క్రీడలలో పాల్గొనబోతున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో పాల్గొని గెలుపొందిన తర్వాత వచ్చే సర్టిఫికెట్ తో భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు లభిస్తాయని మెరుగైన విద్యా కు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు సంపాదించి వివిధ శాఖల్లో స్థిరపడ్డారని భవిష్యత్తులో మీరు కూడా ఆటల పోటీల్లో గెలిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత అతను ఎస్సై రమేశ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ఉపాధ్యాయులు. ప్రేమలత,శ్రీలత, రేణుకా,ప్రవీణ్,శ్రీను,భగత్,తదితరులు పాల్గొన్నారు..

ఎన్‌హెచ్-563 ప్రయాణానికి సిద్ధం



కరీంనగర్, (సింగిడి): భారత్‌మాల పరియోజన పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ. 1,641 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన హనుమ కొండ–కరీంనగర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–563) ప్రయాణానికి పూర్తిగా సిద్ధమైందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు వాహనాల ప్రయోగాత్మక ప్రయాణాన్ని నిర్వహిస్తున్నారని, త్వరలోనే రహదారిని అధికారికం గా ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. 68 కిలోమీటర్ల మేర నాలుగు వరుసలుగా నిర్మించిన ఈ రహదారిపై గంటకు 100 కిలోమీటర్ల వేగంతో వాహనాలు ప్రయాణించేలా రూపకల్పన చేశారని పేర్కొన్నారు. రహదారిలో 9 భారీ వంతెనలు, వంతెనలు, 23 చిన్న వంతెనలు, 25 అండర్‌పాస్‌లు, అలాగే శంకరపట్నం, మానకొండూర్, హుజూరాబాద్ తదితర ప్రాంతాల్లో బైపాస్ రహదారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధునాతన రవాణా నిర్వహణ వ్యవస్థ, నిఘా కెమెరాలు, సౌర విద్యుత్ దీపాలు, ప్రమాదాల సమయంలో తక్షణ స్పందనకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. హనుమ కొండ, వరంగల్ నుంచి కరీంనగర్‌కు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుందని, సుమారు 45 నిమిషాల్లో చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ రహదారి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కృషితో సాకారమైందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు, జరుగుతున్నాయని పేర్కొన్నారు. కరీంనగర్, జగిత్యాల జాతీయ రహదారి అభివృద్ధికి దాదాపు రూ. 2 వేల కోట్లతో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, రానున్న రెండేళ్లలో ఆ రహదారిని కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు చేపడుతున్నట్లు సునీల్‌రావు తెలిపారు. కరీంనగర్ నగర అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుతున్నాయని, నగర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు కొనసాగుతు న్నాయని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమా ర్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని సునీల్‌రావు పేర్కొన్నారు.

రూ.1,641 కోట్లతో నిర్మించిన హనుమకొండ, కరీంనగర్ జాతీయ రహదారి పై ట్రయల్ రన్ కొనసాగుతోంది. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ సునీల్‌రావు

పంట మార్పిడి పై రైతులకు క్షేత్ర ప్రదర్శన

ఆరుతడి పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలి
మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్



జమ్మికుంట, (సింగిడి): అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ సంస్థ కరీంనగర్ వారి సౌజన్యంతో జమ్మికుంట మండలంలోని మడిపల్లి, తనుగుల, వావిలాల గ్రామాలలో క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు. మడిపల్లి గ్రామంలో పంట మార్పిడి పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి ప్రస్తుత ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల్లో పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగు చేయాలని సూచించారు. వావిలాల గ్రామంలో వరి పంటలో జీవ ఎరువుల వాడకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి భూమిలో అందుబాటులో లేని రూపంలో ఉన్న భాస్వరం, పొటాష్ ఎరువులను మొక్కలకు అందే విధంగా చేస్తాయని తెలిపారు. తనుగుల గ్రామంలో వరి పంటలో నానో ఎరువుల వాడకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి రసాయన ఎరువుల వాడకాన్ని పంట అవసరం మేరకే వాడుకుంటూ నానో ఎరువులను స్ప్రే రూపంలో ఉపయోగించుకోవడం వలన నేల ఆరోగ్యం, పంట ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. పంటల సాగు లో ఎదురయ్యే సమస్యలపై సలహాలు కొరకు స్థానిక కెవికె శాస్త్రవేత్తలను కానీ, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

పారమిత పాఠశాలలో ప్రతిభకు ప్రోత్సాహం

46 మంది విద్యార్థులకు రూ.6.05 లక్షల నగదు పురస్కారాలు



కరీంనగర్, (సింగిడి): విద్యార్థుల్లో విద్యాపరమైన ప్రతిభతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లోని నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు పారమిత ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందజేశారు. 2025--26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుంచి 9వ తరగతి వం-కు విద్యార్థుల ప్రతిభను పరిగణనలోకి తీసుకుని 46 మందిని ఎంపిక చేశారు. ప్రతి తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ. 25 వేలు, రెండో స్థానానికి రూ. 20 వేలు, మూడో స్థానానికి రూ. 15 వేలు, నాలుగో స్థానానికి రూ. 10 వేలు, ఐదో స్థానానికి రూ. 5 వేల చొప్పున నగదు పురస్కారాలు అందజేశారు. మొత్తం రూ. 6. 05 లక్షల నగదు బహుమతులను విద్యార్థులకు అందించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి సరైన సమయంలో ప్రోత్సహించడమే తమ లక్ష్యమన్నారు. 'ప్రతిభను గుర్తిద్దాం--ప్రోత్సహిద్దాం--భవిష్యత్తును నిర్మిద్దాం' అనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు ఉన్నత విద్య వైపు అడుగులు వేయడానికి ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. విజేత విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన ప్రసాదరావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, అనుకర్‌రావు, వినోదరావు, యు.వి.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్, గోపీకృష్ణ, శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యాటక అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

ప్రతి జిల్లాకు ప్రత్యేక నోడల్ అధికారి. ప్రాచీన గ్రంథాల డిజిటలీకరణకు చర్యలు, రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్



కరీంనగర్,(సింగిడి): ప్రతి జిల్లాలోని ప్రత్యేక పర్యాటక సామర్థ్యాన్ని గుర్తించి, మూడేళ్ల సమగ్ర పర్యాటక కార్యాచ రణ ప్రణాళికను రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్ జిల్లా కలె క్టర్లను ఆదేశించారు. బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో పర్యాటక అభివృద్ధి, జ్ఞాన భారతం మిషన్ అమలు పై ఆమె వీడియో సమావేశం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి జిల్లాలో పర్యాటక కార్యక్రమాల సమన్వయానికి ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని వాణి ప్రసాద్ సూచించారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 142 వారాంతపు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, పెట్టుబడి అవకాశాలు, ప్రచార కార్యక్రమాలను రూపొం దించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో చేపట్టగల ప్రాజెక్టులను గుర్తించి, ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రాజె క్టు ప్రతి పాదనలు, సాధ్యాసాధ్యాల నివేదికలు, అవసర మైన పత్రాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, అందుబా టులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించడం తో పాటు, సామాజిక బాధ్యత నిధులు, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా వనరులను సమీక రించాలని తెలిపారు. జ్ఞాన భారతం మిషన్‌లో భాగంగా చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలు, ఇతర ప్రాంతాల్లో ఉన్న ప్రాచీన గ్రంథాలు, శాసనాలు, తాళపత్ర గ్రంథాలను గుర్తించి సంరక్షించాలని సూచించారు. ప్రతి జిల్లాలో సమగ్ర సర్వే నిర్వహించి, వాటిని డిజిటలీ కరించి భవిష్యత్ తరాలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించాలని సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, భద్రతా కెమెరాలు, సూచిక బోర్డులు, సమాచార కేంద్రాలు, స్థానిక మార్గదర్శకులు, ఆహార కేంద్రాలు, దివ్యాంగులకు అనుకూల మార్గాలు, రహదారి సౌకర్యాలు వంటి ప్రాథమిక వసతు లను ప్రాధాన్యతా క్రమంలో కల్పించాలని అన్నారు. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో 16 వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి రూ. 8. 45 కోట్లతో చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక పర్యా టక గుర్తింపు, ప్రచార వ్యూహాన్ని రూపొందించి, ముఖ్య పర్యాటక ప్రాంతాలను ప్రధాన ఆకర్షణ లుగా అభివృద్ధి చేయాలని వాణి ప్రసాద్ సూచిం చారు. చలనచిత్ర పర్యాటకం, ప్రపంచ పర్యాట క దినోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు పర్యాటక అభివృద్ధి సంస్థ సహాయ కార్యనిర్వహణ ఇంజనీర్ జీవనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో ఘనంగా అస్మిత ఖేలో ఇండియా రగ్బీ పోటీలు

క్రీడలతో యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయి
నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, (సింగిడి): యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు బాలిక లను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహిం చిన అస్మిత ఖేలో ఇండియా నగరస్థాయి రగ్బీ పోటీలు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొంది స్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు ఉన్నత స్థాయిలో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా–అస్మిత వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువత, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తోందన్నారు. ప్రతిభావంతులకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు కల్పించడమే వీటి లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో రగ్బీ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తున్న రగ్బీ సంఘం ప్రతినిధులను మేయర్ అభినందించారు. ఇటువంటి పోటీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని వేదికగా నిలుస్తాయని అన్నారు.

వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

పీస్ కమిటీ సమావేశంలో రూరల్ సీఐ పులి వెంకట్



జమ్మికుంట, (సింగిడి): ఇల్లంద కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి వెంకట్ ఆధ్వ ర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి వివిధ వర్గాల ప్రతినిధు లు, మత పెద్దలు,స్థానిక ప్రముఖులు హాజర య్యారు. ఈసందర్భంగా రాబోయే వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడంపై చర్చించారు. సమాజంలో మత సామరస్యాన్ని, శాంతిభద్రతలను కాపాడటంలో పీస్ కమిటీ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని సీఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభ్యులకు సిఐ కొన్ని సూచనలు చేశారు. సామాజిక మాధ్యమాలపై నిఘా సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, రెచ్చగొట్టే సందేశాలు వదంతులను ఎవరూ నమ్మవద్దని, ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని స్పష్టం చేశారు. ఏ ప్రాంతంలోనైనా చిన్నపాటి వివాదాలు లేదా అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సామరస్య పూర్వక అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో, సంప్రదాయబద్ధంగా పండుగలను జరుపుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పీస్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

జమ్మికుంట,(సింగిడి): జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ .బీ రమేష్ అధ్యక్షతన ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకఅధ్యాపకేతర సిబ్బంది కలసి కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాళోజీ మహోన్నత వ్యక్తిత్వం కలవాడని, తెలంగాణ భాష, యాస, సంస్కృతి కోసం నిరంతరం పాటు పడ్డారని అన్నారు. తెలంగాణ వాడుక భాష పదాల ప్రత్యేకత గురించి వివరించారు. కాళోజీ జీవితాన్ని విద్యా ర్థులు ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ మురాడి శ్యామల మాట్లాడుతూ తెలంగాణ భాషా, సాహిత్యం ప్రాముఖ్యతను గురించి వివరించారు. కాళోజీ కవితలను ఉదహరిస్తూ కాళోజీ వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదెలు కుమా ర్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డా, కే. రాజేంద్రం ,స్టాఫ్ క్లబ్ సెక్రెటరి డా, కే.గణేష్, ఉమా కిరణ్, డాక్టర్ కే. మాధవి , డాక్టర్ రాజ కుమార్, కిరణ్ కుమార్, డాక్టర్ పీ.స్వప్న, డాక్టర్ ఎంబాడి రవి, పీ.శ్రీనివాస్ రెడ్డి, ఎల్. రవీందర్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ సుష్మ, డా.రవిప్రకాష్ అరుణ్ కుమార్ రమేష్, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నివాళిలో సేవాస్ఫూర్తి.. మహిళలకు చేయూత

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు





సుల్తానాబాద్, అక్టోబరు 05 (సింగిడి): నాయకత్వం అంటేకేవలం రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడంకాదని.. ప్రజల భావోద్వేగాలను గౌర విస్తూ, మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయడమే ప్రజా సేవ కు అసలైన అర్థమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయరమ ణారావు చాటిచె ప్పారు. సుల్తానాబాద్‌లో సోమ వారం ఆయన వరుసగా నిర్వహించిన మూడు కార్యక్రమాలు ప్రజా సంక్షేమంపై తనకున్న నిబద్ధతను చాటా యి.తొలుత కాక వెంకటస్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణా రావు ఆయనకు ఘనంగా నివాళులర్పిం చారు. ప్రజా సేవలో కాక వెంకటస్వామి చేసిన సేవలను స్మరిం చుకున్నారు.

మహిళలకు ఆర్థిక అండగా..

అనంతరం యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్ర మంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు రూ. 6. 94 కోట్ల బ్యాంకు అనుసంధాన రుణాల చెక్కులను అందజేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభు త్వం అండగా నిలుస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక ప్రగతికి మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

విద్యార్థులతో కలిసి భోజనం..

భవిష్యత్‌పై భరోసా...

తదుపరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో హరే రామ హరే కృష్ణ ట్రస్టు ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఇంటర్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థు లతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యారంగానికి ప్రభుత్వం అత్యం త ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఒకే రోజు మూడు కార్యక్రమాల్లో పాల్గొన్న విజయ రమణారావు.. సేవకు నివాళి, మహిళల కు చేయూత, విద్యార్థుల కు భరోసా అనే మూడు అంశాలను ప్రజల ముం దుంచారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినపల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, కమిషనర్ తిప్పరాజు రమేష్, కౌన్సిలర్లు, మండల సర్పం చులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో పసిబిడ్డలకు ఆరోగ్య కవచం!

- ఆకెనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిశీలన
- కోడిగుడ్లు, బాలమృతం పంపిణీ



అంతర్గాం, అక్టోబర్ 05 (సింగిడి): చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తూ.. పోషకాహార లోపా న్ని అధిగ మించే లక్ష్యంతో అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నా రులకు పౌష్టికాహారం అందించడం తో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేలా పలు కార్యక్ర మాలు చేపట్టారు.అంగన్‌వాడీ టీచర్ సున్నం విజయ పర్యవేక్షణలో కేంద్రానికి వచ్చిన చిన్నారుల ఎత్తు, బరువులను కొలిచి వివరాలను నమోదు చేశారు. పిల్లల ఎదుగుదల తీరును పరిశీలిస్తూ, అవసరమైన పోషకాహారం అందేలా తల్లిదండ్రు లకు సూచనలు చేశారు.చిన్నారుల తల్లులకు కోడిగు డ్లు, బాలమృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని సూచిం చారు.

పిల్లల భవిష్యత్తుకు పోషకాహారమే పునాది

చిన్న వయసులో తీసుకునే పౌష్టికాహారం పిల్లల శారీరక, మానసిక ఎదుగు దలపై ప్రభావం చూపుతుందని టీచర్ సున్నం విజయ పేర్కొన్నారు. అంగన్‌వాడీకేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా శంకరమ్మతో పాటు చిన్నారుల తల్లులు, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలబాలికలు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులపై ఫోకస్..

- బాధితులకు న్యాయం చేయడమే పోలీసుల బాధ్యత!
- సమస్య ఏదైనా సరే.. చట్టపరిధిలో పరిష్కారం చూపాలి
- ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు..
- అధికారులకు సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశం



రామగుండం, అక్టోబర్ 05: (సింగిడి): ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి చట్టబద్ధమైన పరిష్కారం చూపడంలో పోలీస్ అధికారులు ముందుండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో సీపీ అంబర్ కిషోర్ ఝా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన బాధితులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. సంబంధిత అంశాలపై అధికారులతో చర్చించి, అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.బాధితులు అందజేసే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని సీపీ సూచించారు. సమస్య తీవ్రత, వాస్తవ పరిస్థితులను పూర్తిగా తెలుసుకున్న అనంతరం చట్టపరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఫిర్యాదు పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అంబర్ కిషోర్ ఝా సూచించారు. ప్రతి ఫిర్యాదు ఏ దశలో ఉందో సమీక్షిస్తూ, బాధితులకు సకాలంలో సమాచారం అందించాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు, బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందించే విధంగా అధికారులు వ్యవహరించాలని సీపీ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసులను ఆశ్రయించాలని, చట్టపరిధిలో న్యాయం చేసేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్టే లక్ష్యం!

- ప్రమాదాలకు దారితీసే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా
- ట్రాఫిక్ ఉల్లంఘనలపై కొరడా
- బ్లాక్ స్పాట్లను గుర్తించి భద్రతా చర్యలు
- స్కూల్ వాహనాలపై విస్తృత తనిఖీలు



గోదావరిఖని, అక్టోబర్ 05 (సింగిడి): రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలే కీలకమని, ప్రమాదాలకు కారణమయ్యే ప్రతి అంశాన్ని గుర్తించి నియంత్రించాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. రహదారి భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక సమావేశం జరిగింది.గోదావరిఖని 1 టౌన్, 2 టౌన్, రామగుండం సర్కిల్, పెద్దపల్లి పరిధిలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని డీసీపీ సూచించారు. ప్రమాదకర మలుపులు, కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, బ్లాక్ స్పాట్లను పరిశీలించి అక్కడి సమస్యలను గుర్తించాలని ఆదేశించారుప్రమాదకర ప్రాంతాల్లో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని రంబుల్ స్ట్రిక్స్, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనదారులు ప్రమాదకర ప్రాంతాలకు చేరుకునే ముందే అప్రమత్తమయ్యే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం సీఐ కృష్ణ కుమార్, గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, గోదావరిఖని 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాకా ఆశయాలే నేటి తరానికి బాటలు



మంచిర్యాల, సెప్టెంబరు 5 (సింగిడి): కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కో సం జీవితాంతం కృషిచేసిన కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకట స్వామి (కాకా) సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంతెన జగన్‌మోహన్‌రావు అన్నారు. కాకా జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా మంచిర్యాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. జగన్‌మోహన్‌రావు నివాసం నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసిడప్పు చప్పుళ్ల నడుమ ర్యాలీగా బయలుదేరారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ ఎదుట ఉన్న కాకా విగ్రహం వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. మాట్లాడుతూ.. కాకా రాజకీయాలను పదవుల కోసం కాకుండా ప్రజల కోసం ఉపయోగించుకున్నారని కొనియాడారు. ముఖ్యంగా కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం తెలంగాణ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు.

కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేయాలి



మంచిర్యాల, అక్టోబరు 5 (సింగిడి): సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే--7 గనికి బీఎంఎస్ నూతన ఫిట్ కమిటీని ప్రకటించారు. కార్మికుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతోపాటు వారి హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పనిచేయాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్)శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్‌రెడ్డి నూతన కమిటీ సభ్యులకు సూచించారు. గనిస్థాయిలో కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంలో ఫిట్ కమిటీ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నియామక పత్రాన్నిగని మేనేజర్ తిరుపతికి ఏరియా కార్యదర్శి రాజారాం కిరణ్‌కుమార్ అందజేశారు. నూతన ఫిట్ సెక్రటరీ, కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నూతన కమిటీ ఫిట్ సెక్రటరీ కుంట రాజు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ అలిగేటి వెంకటేష్ కో ఆర్డినేటర్ బోయిన మల్లయ్య జాయింట్ సెక్రటరీలు సామల కిషోర్, చవాన్ కరందాస్, అనుగుల శ్రీకాంత్, కటుకూరి కొండల్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు మండల నరేష్, బొమ్మకంటి రవి, మెట్ట నాగరాజు, సామ అశోక్‌కార్యక్రమంలో జెళ్ల తిరుపతి, కనవెన సాగర్, అప్పల బీరయ్య జాయింట్ సెక్రటరీలు పాల్గొన్నారు.

హక్కులకోసం లారీ డ్రైవర్ల ఐక్య పోరాటం

- జీవో నంబర్ 6 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి : సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య



సుల్తానాబాద్, అక్టోబరు05 (సింగిడి): రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న లారీ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని పూసాల పెద్దమ్మ గుడి వద్దరైస్ మిల్లు లారీ డ్రైవర్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా తాండ్ర అంజయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6 ప్రకారం లారీ డ్రైవర్లకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధమైన పీ ఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యాలతో పాటు వారాం తపు, పండగ సెలవులను అమలు చేయాలని కో రారు. ఏళ్ల తరబడి రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న పే ద కార్మికుల హక్కులను కాపాడేందుకు డ్రైవర్లంతా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. అనంతరం లారీ డ్రైవర్ల యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తాండ్ర అంజయ్య, అధ్యక్షుడిగా పోగుల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా జంగా తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా మంజూరు అహ్మద్ బేగ్, కాసర్ల మహేందర్‌రెడ్డి, రబ్బాని, మజహర్, మునీర్, ఆసంపల్లి శంకర్, మాతంగి శంకర్, దాసరి సంతోష్, వాజీద్ అలీ, కొల్లూరి అంజయ్య, నజీర్, మల్లేష్, సారయ్య, ఇమ్రాన్ తదితరులు ఎన్నికయ్యారు. సుల్తానాబాద్ మండల కో-కన్వీనర్‌గా మాతంగి రాజమల్లు ఎంపికయ్యారు. సమావేశంలో పలువురు లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు భారీ ఉద్యోగావకాశాలు.. 9న జాబ్ మేళా!

- 40 పోస్టులకు నియామకాలు..
- రూ. 20 వేల వరకు వేతనం
- అర్హత ఉన్న యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్



పెద్దపల్లి, అక్టోబర్ 5 (సింగిడి): జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 9న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. కేకే ఎంటర్ప్రైజెస్ సంస్థలో మొత్తం 40 ఉద్యోగ ఖాళీలకు ఈ జాబ్ మేళా ద్వారా నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో 10 సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్ పోస్టులు, 30 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ పోస్టులు ఉన్నాయని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు పెద్దపల్లి ప్రాంతంలోనే ఉద్యోగ అవకాశం ఉంటుందని తెలిపారు.సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్ పోస్టులకు మెకానికల్ లేదా ఎలక్ట్రికల్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన పురుష అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ. 15 వేల వేతనం అందజేస్తారని తెలిపారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ పోస్టులకు ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ విద్యార్హతలు కలిగిన పురు షులు, మహిళలు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ. 20 వేల వేతనం అందజేస్తారని వివరిం చారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 9న ఉదయం 10 గంటలకు పెద్దపల్లి పెద్దకల్వలలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం (ఐడిఓసి) మొదటి అంతస్తులోని రూమ్ నంబర్ 233లో ఉన్న జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి హాజరుకావాలని సూచించారు.అభ్యర్థులు తమ అప్‌డేటెడ్ సీవీ/రెజ్యూమ్, విద్యా ర్హతల జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ ఆధార్ జిరాక్స్, అనుభవ ధ్రువీక రణ పత్రం (ఉంటే) వెంట తీసుకు రావాలని తెలిపారు. మరిన్ని వివ రాల కు 8985336347, 81212 52443 నంబర్లలో సంప్రదించా లని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ సూచించారు.

ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేస్తే బిగ్ యాక్షన్!

- హెల్మెట్ నుంచి డ్రంక్ డ్రైవింగ్ వరకు.. ప్రతి నిబంధన పాటించాల్సిందే
- మైనర్లకు బైక్ ఇస్తే యజమానులపైనా కేసులు..
- వాహనదారులకు ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు హెచ్చరిక



గోదావరిఖని, అక్టోబర్ 05 (సింగిడి): రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రామగుండం ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు స్పష్టం చేశారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాలు, ట్రాఫిక్ ఏసీపీ చి. శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను వెల్లడించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ సూచించారు. హెల్మెట్ కేవలం ట్రాఫిక్ నిబంధన కోసం కాకుండా ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించా లని, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం పూర్తిగా మానుకోవాలని సూచిం చారు. నిబంధనలు ఉల్లంఘించి వేగంగా ప్రయాణించడం వల్ల ప్రమా దాలకు ఆస్కారం పెరుగుతుందని హెచ్చరించారు.ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేయరాదని సీఐ స్పష్టం చేశారు. సరదా కోసం చేసే చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని పేర్కొంటూ వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

రోడ్డుపైనే పార్కింగ్ చేస్తే ప్రమాదమే

ప్రధాన రహదారులపై ఇష్టానుసారంగా వాహనాలను నిలిపివేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. రహదారులపై వాహనాలు పార్కింగ్ చేయకుండా నిర్దేశిత ప్రాంతాలను వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మద్యం సేవించి వాహనం నడిపే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని సీఐ రాజేశ్వరరావు హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.మైనర్లకు ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులు, వాహన యజమానులను సీఐ హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనం అందించిన యజమానిపై కూడా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వాహన పత్రాలు సక్రమంగా ఉండాలి

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు చెల్లుబాటులో ఉన్నాయో లేదో ముందుగానే పరిశీలించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారని సీఐ తెలిపారు. ప్రజలు నిబంధనలు పాటించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సై ఎన్. రామరాజు పాల్గొన్నారు.

ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రంపై

ఆహార భద్రత శాఖ కొరడా

- ఎఫ్ఎస్ఎస్ఏఐ నమోదు తాత్కాలిక నిలిపివేత
- ఆహార భద్రతాధికారి అరవింద్ రెడ్డి



సుల్తానాబాద్, అక్టోబరు 05 (సింగిడి): సుల్తానాబాద్ మండలం నారాయణ్‌పూర్ ఎక్స్‌రోడ్, సుగ్గంపల్లిలోని మెస్సర్స్ సాయి సవారియా ఐస్‌క్రీమ్ కేంద్రంలో ఫిర్యాదు ఆధా రంగా ఆహార భద్రత అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సం దర్భంగా పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, తయారీ విధానంలో పలు లోపాలను గుర్తించినట్లు పెద్దపల్లి ఆహార భద్రత అధికారి అ-రవింద్ రెడ్డి తెలిపారు.తయారీ కేంద్రంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ ప్రదర్శించకపో వడంతో పాటు, పాలు మరిగించే, కోవా తయారు చేసే ప్రాంతాలు పూర్తిగా మూసి లేకపోవడం, కీటక నిరోధక జాలీలు లేకపోవడం, పైకప్పు, గోడలు, నేల అపరిశుభ్రం గా ఉండటం, మురుగు కాలువలకు కప్పులు లేకపోవడం వంటి లోపాలను గుర్తించారు. ఆహారాన్ని నిర్వహించే సిబ్బంది రక్షణ దుస్తులు, మాస్కులు, హెయిర్ కవర్లు ధరించకపోవడం, వైద్య, తెగుళ్ల నియంత్రణ రికార్డులు లేకపోవడం, తగినంత వెలుతురు, వెంటిలేషన్ లేకపోవడం వంటి లోపాలు కూడా బయటపడ్డాయి. తనిఖీల్లో గడువు ముగిసిన 6 లీటర్ల చొప్పున నాలుగు ప్యాకెట్ల ఫుల్‌క్రీమ్ పాలు, తయారీ--గడువు తేదీలు లేని 5 లీటర్ల బాదం పాలు, సుమారు 3 కిలోల మాడిపోయిన కోవాను అధికారులు పారవేశారు. ల్యాబ్ పరీక్ష నివేదికలు లేకుండా కుల్ఫీ ప్యాకేజింగ్ సామగ్రిని వినియోగిస్తు న్నట్లు గుర్తించారు.ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా యూనిట్ ఎఫ్ఎస్ఎస్ఏఐ నమోదు తాత్కాలికంగా నిలిపివేసి నట్లు ఆహార భద్రత అధికారి అరవింద్ రెడ్డి తెలిపారు.

వేధింపులపై మౌనం వద్దు.. షీ టీమ్‌కు సమాచారం ఇవ్వండి!

- భయపడొద్దు.. ఫిర్యాదు చేస్తే వివరాలు గోప్యంగా ఉంచుతాం
- విద్యార్థులకు షీ టీమ్‌పై అవగాహన.. పోక్సో, సోషల్ మీడియా, ఆన్‌లైన్ మోసాలపై సూచనలు



పెద్దపల్లి, అక్టోబర్ 5 (సింగిడి): మహిళలు, విద్యార్థుల భద్రతకు షీ టీమ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎవరైనా వేధింపులకు పాల్పడితే భయపడకుండా వెంటనే సమాచారం అందించాలని పెద్దపల్లిషీటీమ్ సభ్యులు సూచించారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు షీ టీమ్ ఇన్‌చార్జి ఎసఐ ఎం.లావణ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి శాంతినగర్‌లోని సింధూర ఐటీఐ కళాశాలలో సోమవారం విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా షీటీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ.. తెలియని వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. టీనేజ్ వయసులో చోటుచేసుకునే శారీరక, మానసిక మార్పులు, మహిళల భద్రత, సోషల్ మీడియా ప్రభావం, ఆన్‌లైన్ మోసాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు వివరించారు.సోషల్ మీడియాను బాధ్యతా యుతంగా వినియోగించాలని, పరిచయం లేని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు తదితర సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, సందేశాలకు స్పందించవద్దని తెలిపారు.వేధింపులకు గురైతే మౌనంగా ఉండకుండా వెంటనే షీ టీమ్‌కు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. మహిళలు, విద్యార్థుల భద్రత కోసం బస్టాండ్‌లు, ప్రధాన చౌరస్తాలు, జనసమీకరణ ప్రాంతాలు, కళాశాలల వద్ద షీ టీమ్ నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.వేధింపులు, మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు ఎదురైతే 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 100/112, ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. మహిళలు ప్రయాణ సమయంలో భద్రత కోసం టీ సేఫ్ యాప్‌ను వినియోగిం చుకోవాలన్నారు.

పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా భాస్కర్



సుల్తానాబాద్, అక్టోబరు 05(సింగిడి): సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులుగా మూడోసారి ఏకగ్రీవంగా కొమురవెల్లి భాస్కర్ ఎన్నికయ్యారు, వైశ్య భవన్ లో ఎన్నికలు నిర్వహిం చుకోవడం జరిగింది, గౌరవ అధ్యక్షులు గా కొమురవెల్లి రామ్మూర్తి , సెక్రటరీ గా పుల్లూరి రమేష్ , క్యాషియర్ గా కొమురవెల్లి (కేబి) శ్రీని వాస్ , శ్రీ వాసవి మాత దేవాలయం చైర్మన్ గా చకిలం మారుతి, సెక్రటరీగా నార్ల శ్రీనివాస్, పట్ట ణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలి గా పల్ల అపర్ణల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

singidinews@gmail.com

రచితా రామ్ బుగ్గలు గిల్లిన అభిమాని

కన్నడ స్టార్ హీరోయిన్, 'డింపుల్ క్వీన్'గా పేరుగాంచిన రచితా రామ్‌కు తన పుట్టినరోజు వేడుకల్లో ఒక అభిమాని నుంచి ఊహించని, ఆసక్తికరమైన అనుభవం ఎదురైంది. సెల్ఫీ తీసుకున్న ఆనందంలో ఓ యువకుడు ఆమె బుగ్గలు గిల్లగా, రచిత ఏమాత్రం కోపగించుకోకుండా చిరునవ్వుతో స్పందించి తన అభిమానుల మనసు గెలుచుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా రచితా రామ్ తన పుట్టినరోజును అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అక్టోబర్ 3న అర్ధరాత్రి నుంచే బెంగళూరులోని ఆర్ఆర్ నగర్‌లో ఉన్న ఆమె నివాసం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. ఆమె నటించిన పాత్రల భారీ కటౌట్లతో ఆ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది. అభిమానుల ప్రేమకు స్పందించిన రచిత, వారితో కలిసి ఫొటోలు దిగుతూ సందడి చేశారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు సెల్ఫీ తీసుకున్న తర్వాత ఆప్యాయంగా ఆమె రెండు బుగ్గలను గిల్లాడు. ఈ అనూహ్య పరిణామానికి రచిత ఒక్కక్షణం ఆశ్చర్యపోయినా, వెంటనే తేరుకుని నవ్వేశారు. అభిమాని అత్యుత్సాహాన్ని ఆమె సానుకూలంగా తీసుకోవడం అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భాగంగా, గాయకుడు సునీల్ ఆమె కోసం ప్రత్యేకంగా స్వరపరిచిన 'అచ్చు మెచ్చు రచ్చు' అనే పాటను ఆలపించడం మరో విశేషం. అభిమానుల ప్రేమకు భావోద్వేగానికి గురైన రచిత, మైక్ అందుకుని ప్రసంగించారు. "మీరు అరవాల్సిన పనిలేదు, మీకోసం నేను అరుస్తాను" అంటూ, సరైన మార్గంలో డబ్బు సంపాదించాలని, ఇతరులకు సహాయం చేయాలని అభిమానులకు సూచించారు.

మంగళవారం
6-10-2026

సినిమా సింగిడి
Cinma Singidi

'ఎవ్వరినీ వదిలిపెట్టను'

'చుట్టమల్లే' మార్ఫింగ్ వీడియోపై ఎన్టీఆర్ ఫైర్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ను దుర్వినియోగం చేస్తూ క్రియేట్ చేసిన 'చుట్టమల్లే' సాంగ్ మార్ఫింగ్ వీడియోపై స్టార్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ఏఐని ఉపయోగించి ఇలాంటి పనులు చేయడాన్ని నీచమైన చర్యగా అభివర్ణించారు. ఇది అసహ్యకరమైన, రోత పుట్టించే సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. దీని వెనుక ఉన్న వాళ్లను ఎవరినీ వదిలిపెట్టబోనని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అత్యంత నీచమైన రీతిలో అవమానించడానికి ఏఐని ఉపయోగించేలా దిగజారిపోయారు. మార్ఫింగ్ చేసిన ఘటన వెనుక ఉన్న వాళ్లను ఎవ్వరినీ నేను వదిలిపెట్టను. దీన్ని సృష్టించిన వారిపై, సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. దయచేసి ఇలాంటి కంటెంట్‌ను చూడవద్దు.



'ది ప్యారడైజ్' వసూళ్లే సాక్ష్యం..

నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ



సినిమా రివ్యూలకు, బాక్సాఫీస్ కలెక్షన్లకు ప్రత్యక్ష సంబంధం ఉందని సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన నాని పీరియడ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విజయాన్నే ఇందుకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రానికి మిశ్రమ, నెగెటివ్ రివ్యూలు వచ్చినా వసూళ్లు నిలకడగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తమ్మారెడ్డి, "ది ప్యారడైజ్ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ. 150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఒక్క భారత మార్కెట్లోనే రూ. 120 కోట్ల వరకు రాబట్టింది. సినిమాను అధిక ధరలకు కొనుగోలు చేసిన బయ్యర్లు ప్రస్తుతం నష్టాల నుంచి బయటపడుతున్నారు. నైజాం ఏరియా డిస్ట్రిబ్యూటర్లు లాభాల్లోకి అడుగు పెట్టారు" అని వివరించారు.

'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి లేనట్లే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. దీంతో సినిమా కథ, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన పలువురు ప్రముఖ కథానాయికలు కనిపించనున్నారనే వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణె, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌తో ముడిపడి ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో హీరోయిన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి 'రాకా'లో నటించబోతున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్త అభిమానుల్లోనూ ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ఈ ప్రచారంపై ఐశ్వర్య లక్ష్మి స్వయంగా స్పందించింది. తాను 'రాకా' సినిమాలో భాగం కాదని ఆమె స్పష్టం చేసింది. అంతేకాదు, తనను ఎవరైనా ఈ సినిమాలో చేర్చాలని సరదాగా స్పందించడం ఆసక్తికరంగా మారింది. దీంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐశ్వర్య లక్ష్మి 'రాకా' తారాగణంలో లేరని భావించవచ్చు, అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో భవిష్యత్తులో తారాగణానికి సంబంధించి మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అట్లీ గతంలో భారీ కమర్షియల్ అంశాలతో సినిమాలను తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు భాగం కానున్నారనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కథకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ కీలక మహిళా పాత్రలు ఉండనున్నాయని, వాటి కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే పూర్తి తారాగణంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించే వరకు ప్రచారంలో ఉన్న పేర్లను నిర్ధారించలేం. 'రాకా' సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. కథ, నటీనటులు, సాంకేతిక విభాగం ఇలా ప్రతి విషయంలోనూ భారీగా ప్లాన్ చేస్తున్న ఈ సినిమా అల్లు అర్జున్ అభిమానుల్లోనే కాకుండా ఇతర భాషల ప్రేక్షకుల్లోనూ ఆసక్తిని పెంచుతోంది.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737